# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి | సంపుటి: 09 సంచిక :96 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేది: శుక్రవారం 07-06-2024 | పేజీలు:4 వెల: 2.00


## పర్యావరణ పరిరక్షణ బాధ్యత మనదే

హైదరాబాద్,ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా తన నివాస ఆవరణలో మంత్రి పొన్నం ప్రభాకర్ మొక్కలు నాటారు. భవిష్యత్ తరాలు ఆరోగ్యంగా ఉండాలంటే విధిగా ప్రతి పౌరుడు మొక్కలు నాటాలని తెలిపారు. మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు. రాబోయే సమాజాన్ని కాపాడటంలో మనమంతా భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. పిల్లలకు ప్రతి రోజు మొక్కలకు నీళ్లు పోసే విధంగా అలవాటు చేయాలన్నారు. పర్యావరణాన్ని రక్షిస్తేనే ఆ పర్యావరణం మనల్ని రక్షిస్తుందన్నారు. పర్యావరణాన్ని చెడగొట్టే విధంగా చెట్లు కొట్టవద్దని కోరారు. మొక్కలు నాటకపోవడంతో ప్లాస్టిక్ వాడకం పెరిగి ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంటుందని హెచ్చరించారు. ఇప్పటికే కాలుష్యం పెరిగి క్యాన్సర్ వ్యాధిగ్రస్తుల సంఖ్య పెరిగిపోతుందన్నారు. ప్రతి ఒక్కరూ ఈ రాష్టాన్ని పచ్చదనంతో నింపి పర్యావరణాన్ని రక్షించాలని పిలుపునిచ్చారు.

## మంత్రి ఉత్తమ్ చలో మేడిగడ్డ.. మూడు బ్యారేజీల మరమ్మతుల పరిశీలన



హైదరాబాద్,తెలంగాణ ఇరిగేషన్ శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి శుక్రవారం కాళేశ్వరం ప్రాజెక్టు సందర్శించనున్నారు. ఉత్తమ్ తన పర్యటనలో భాగంగా మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను పరిశీలించనున్నారు. మంత్రి వెంట ఇరిగేషన్ ఈఎన్సీ అనిల్‌కుమార్, ఇతర నీటిపారుదల శాఖ అధికారుల బృందం వెళ్లనుంది. హెలిక్యాప్టర్ ద్వారా మధ్యాహ్నం 1గంటలకు సుందిల్లకు చేరుకొని బ్యారేజీని పరిశీలించి, అనంతరం వరుసగా అన్నారం, మేడిగడ్డ బ్యారేజీలను పరిశీలిస్తారు. ఎన్డీఎస్ఏ మధ్యంతర నివేదిక సూచనల మేరకు మేడిగడ్డ వద్ద జరుగుతున్న పనుల పురోగతిని ఉత్తమ్ బృందం పరిశీలించనుంది. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ రెండు రోజుల పర్యటన నేపథ్యంలో ఉత్తమ్ బ్యారేజీలను సందర్శించనున్నారు.ఘోష్ కమిషన్ బ్యారేజీల మరమ్మతు, పునరుద్దరణ పనులను జూన్ 10వ తేదీలోగా పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని కోరిన నేపథ్యంలో ఘోష్ పర్యటన వేళ పనుల పురోగతిని మంత్రి ఉత్తమ్ పరిశీలిస్తారు. రుతుపవనాల ప్రభావంతో కురుస్తున్న వర్షాలకు వస్తున్న వరదల నేపథ్యంలో చేపడుతున్న రక్షణ పనులను సమీక్షించనున్నారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల మరమ్మతులను ఎల్ అండ్ టీ, ఆఫ్‌కాన్స్, నవయుగ వర్క్ ఏజెన్సీలు కొనసాగిస్తున్నాయి. బ్యారేజీల మరమ్మతులు,వర్క్ ఏజన్సీలు చేపట్టిన పనులు, ప్రస్తుత బ్యారేజీల పరిస్థితిని నిర్మాణ సంస్థల టాప్ మేనేజ్‌మెంట్ ప్రతినిధులు మంత్రికి వివరిస్తారు. బ్యారేజీల పరిస్థితి, వాటి మరమ్మతుల ప్రోగ్రెస్ గురించి శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాకు వివరించనున్నారు.

### రెండు రోజుల పాటు జస్టిస్ ఘోష్ పర్యటన

కాళేశ్వరంపై న్యాయ విచారణ జరుపుతున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ శుక్ర, శనివారాల్లో మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను పరిశీలించనున్నారు. ఈ నెల 20వ తేదీ వరకు హైదరాబాద్‌లోనే ఉండి విచారణను పూర్తి చేసి, జూన్ నెలాఖరులోగా నివేదిక ఇచ్చే ప్రయత్నం చేస్తారని సమాచారం. ప్రజాభిప్రాయ సేకరణలో పీసీ ఘోష్ కమిటీకి ఇప్పటిదాకా 54 ఫిర్యాదులు అందాయి. నిర్మాణ సంస్థలకు, ఇంజనీర్లకు, మాజీ ప్రజాప్రతినిధులకు నోటీస్‌లు జారీ చేసే అవకాశముంది.ఇప్పటికే ఘోష్ కమిషన్‌కు సహరించేందుకు నియమించిన నీటి పారుదల శాఖ నిపుణుల కమిటీ మూడు బ్యారేజీల్లో దిగువ భాగాన రాఫ్ట్ పునాదుల వద్ద సీపేజీతో పాటు పలు మరమ్మతు అవసరాలను గుర్తించింది. సీపేజీ అరికట్టేందుకు చర్యలను సూచించింది. మరోవైపు మేడిగడ్డ బ్యారేజీలో దెబ్బతిన్న ఏడో బ్లాక్ వద్ద బుధవారం సెంట్రల్ సాయిల్ మెటిరియల్ రీసెర్చ్ స్టేషన్(సీఎస్ఎంఆరెస్) నిపుణుల బృందం పరీక్షలు కొనసాగిస్తుంది.ఎన్డీఎస్ఏ సూచనల మేరకు నిపుణులు పరీక్షలు చేసి నివేదిక ఇవ్వనున్నారు. వారం రోజుల పాటు ఈ బృందం జియో ఫిజికల్, జియో టెక్నికల్, కాంక్రీట్ పరీక్షలను నిర్వహించనునుంది.

## అసెంబ్లీలో ఓడారు .. పార్లమెంటులో అడుగుపెట్టారు !

హైదరాబాద్,అసెంబ్లీ ఎన్నికలలో ఓటమి పాలయ్యారు. కానీ లోక్ సభ ఎన్నికల్లో గెలిచి పార్లమెంటులో అడుగుపెట్టబోతున్నారు. తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో ఓటమి పాలైన బీజేపీ నేతలు ఈటెల రాజేందర్, బండి సంజయ్, ధర్మపురి అరవింద్, రఘునందన్ రావులు ఈ లోక్ సభ ఎన్నికల్లో గెలవడం అందరి దృష్టిని ఆకర్షించింది.కరీంనగర్ ఎంపీగా బండి సంజయ్ రెండవసారి 2,25,209 ఓట్ల మెజారిటీతో గెలుపొందాడు. ఆరు నెలల క్రితం జరిగిన శాసనసభ ఎన్నికల్లో కరీంనగర్ స్థానం నుండి గంగుల కమలాకర్ చేతిలో 3163 ఓట్ల తేడాతో ఓటమిపాలయ్యాడు.ఈటెల రాజేందర్ గత శాసనసభ ఎన్నికల్లో గజ్వేల్, హుజూరాబాద్ స్థానాల నుండి పోటీ చేశాడు. గజ్వేల్ లో కేసీఆర్ చేతిలో 45031 ఓట్ల తేడాతో, హుజూరాబాద్ లో 16873 ఓట్లతో పరాజయం పాలయ్యారు. తాజాగా మల్కాజ్ గిరి లోక్ సభ స్థానం నుండి 3.90 లక్షల ఓట్ల మెజారిటీతో గెలుపొందాడు.నిజామాబాద్ లోక్ సభలో ధర్మపురి అరవింద్ వరసగా రెండోసారి లక్ష పై చిలుకు ఓట్లతో గెలుపొందాడు. గత శాసనసభ ఎన్నికల్లో కోరుట్ల నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి కల్వకుంట్ల



సంజయ్ చేతిలో 10305 ఓట్ల తేడాతో ఓటమి చవిచూశాడు. దుబ్బాక నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి చేతిలో 53513 భారీ మెజారిటీతో ఓటమి పాలైన రఘునందన్ రావు మెదక్ లోక్ సభ స్థానంలో 49 వేల ఓట్ల మెజారిటితో విజయం సాధించడం విశేషం.

## ఇండియా కూటమికి అన్ని సీట్లెలా వచ్చాయి ? ఇది ఎవరి పతనానికి సంకేతం?



న్యూఢిల్లీ,ఇండియా బ్లాక్‌కు ఈ ఎన్నికల్లో వచ్చే సీట్లు ఎన్ని? ఈ ప్రశ్నకు అన్ని ఎగ్జిట్ పోల్స్ 200కు లోపే అని తేల్చి చెప్పాయి. ఏ ఒక్క ఎగ్జిట్ పోల్ కూడా 200 దాటుతాయని చెప్పలేదు. బట్ అందరి అంచనాలను తలకిందులు చేసింది ఇండియా కూటమి. ఇంతకీ ఈ స్థాయిలో సీట్లు దక్కడం వెనక రీజన్సేంటి ? కూటమి సీట్ల సంఖ్య పెరగడం దేనికి సంకేతం ?ఇండియన్ నేషనల్ డెవలప్‌మెంటల్ ఇన్‌క్లూజివ్ అలయెన్స్. సింపుల్‌గా ఇండియా కూటమి. ఈ కూటమి గెలిచిన సీట్ల సంఖ్య 234. అంటే మ్యాజిక్ ఫిగర్‌కు అత్యంత దగ్గరగా వచ్చింది కూటమి. దీనిని ఎవరూ ఎక్స్‌పెక్ట్ చేయలేదు. అంటే దేశ వ్యాప్తంగా మోడీ మ్యాజిక్ తగ్గింది అని చెప్పకనే చెబుతోంది ఈ ఫలితం. ఇందులో కాంగ్రెస్ గెలిచిన సీట్ల సంఖ్య 99. ఆ తర్వాత యూపీలో బీజేపీ నడ్డి విరిచి సమాజ్‌వాదీ పార్టీ ఏకంగా 37 సీట్లను గెలుచుకుంది. ఆ తర్వాత తృణమూల్ 29 సీట్లు.. డీఎంకే 22 సీట్లతో ఉన్నాయి. అంటే కూటమిలో ఉన్న ప్రతి పార్టీ బలపడింది. 2014లో కాంగ్రెస్ గెలిచిన సీట్లు 52 మాత్రమే. కానీ ఇప్పుడు ఆ నంబర్ ఆల్‌మోస్ట్ డబుల్ అయ్యింది. అంటే కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లోనే కాదు. కాంగ్రేసేతర పాలిత రాష్ట్రాల్లో కూడా కూటమికి అవకాశాలు మెరుగయ్యాయి. అయోధ్య, పాకిస్థాన్, చైనా పేరుతో చేసిన రాజకీయం అంతగా ప్రభావితం చూపలేదు. పేదరికం, నిరుద్యోగం, రిజర్వేషన్ల రద్దు, సామాజిక, ఆర్థిక అంతరాలు పెరుగుతున్నాయంటూ కూటమి చేసిన ప్రచారం ఫలితం చూపించింది. ఎట్ ది సేమ్ టైమ్.. ఒక్కో రాష్ట్రంలో ఒక్కో స్ట్రాటజీని ఫాలో అవుతూ.. బీజేపీకి అడ్డుకట్ట వేసేందుకు పని చేశారు కూటమి నేతలు.యూపీపై ఇండియా కూటమి మేజర్‌గా ఫోకస్ చేసింది. అవసరమైతే తమకు ఒక్క సీటు ఇవ్వకపోయినా.. మద్ధతించేందుకు కాంగ్రెస్ రెడీ అయ్యింది. తమిళనాడులో డీఎంకేకు ఎదురులేకపోవడం కలిసి వచ్చింది. కేరళలో బీజేపీ బలహీనంగా ఉండటం కూడా పాజిటివ్ అంశమే అని చెప్పాలి. మహారాష్ట్రలో కూడా ఎన్డీఏను మట్టికరిపించింది ఇండియా కూటమి. అంతేకాదు బీజేపీలో చేరికలు.. ఈడీ, సీబీఐ రెయిడ్స్.. ఎలక్టోరల్ బాండ్స్.. కొంతమంది వ్యాపారవేత్తలకు మాత్రమే పెద్ద పీట వేయడం. ఇలా ప్రతి అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాయి కూటమి నేతలు. దీంతో ప్రజల ఆలోచన విధానం మారింది. అబ్ కీ బార్ చార్ సౌ బార్.. అంటూ మోడీ చేసిన ప్రచారం ప్రచారానికే పరిమితం చేయడంలో సక్సెస్ అయ్యింది ఇండియా కూటమి.మరి కూటమి మెజారిటీ మార్క్‌ను ఎందుకు చేరుకోలేకపోయింది.. ? దీనికి ఆన్సర్ సింపుల్.. సరైన ఐక్యత లేకపోవడం. దీనికి పూర్తిగా కాకపోయినా.. కొంచమైనా ఇద్దరిని కారణంగా చెప్పుకోవచ్చు. వారిద్దరు మరేవరో కాదు.. ఒకరు అరవింద్ కేజ్రీవాల్.. రెండో పర్సన్ మమతా బెనర్జీ.. వీరిద్దరు అందితే కాళ్లు.. లేకపోతే జుట్టు.. అన్నట్టుగా వ్యవహరించారని చెప్పవచ్చు. ఢిల్లీలో ఉన్న ఏడు లోక్‌సభ స్థానాలను క్లీన్ స్వీప్ చేసింది బీజేపీ. అంటే కేజ్రీవాల్ మ్యానియా అస్సలు పనిచేయలేదని చెప్పవచ్చు. లిక్కర్ స్కామ్‌లో అరెస్టైన కేజ్రీవాల్.. ఆ సింపతి ఫుల్‌గా వర్కౌట్ అవుతుందని ఆశించి భంగపడ్డారు. తన బరువు దగ్గరి నుంచి మొదలు పెడితే.. ప్రచారం మొత్తాన్ని తన చుట్టూనే తిప్పారు. కానీ ప్రజలు దాన్ని అస్సలు రీసివ్ చేసుకోలేదని క్లియర్ కట్‌గా అర్థమవుతోంది. ఈ రిజల్ట్ ఆయనకు ఓ కనువిప్పు అనే చెప్పాలి. ఎన్నికలకు ముందు వరకు కేజ్రీవాల్ తనను తాను చాలా గొప్పగా ఊహించుకున్నట్టు కనిపించింది. కూటమికి నా అవసరం ఉంది తప్ప.. నా అవసరం కూటమికి లేదు. అన్నట్టుగా ఉండేది.. బట్ ఆ అంచనా తప్పింది.సెకండ్.. మమతా బెనర్జీ.. బెంగాల్ నా గడ్డ.. అడ్డా అన్నట్టుగా వ్యవహరించారు దీదీ. అంతేకాదు.. ఇక్కడ సీట్ షేరింగ్‌కు అస్సలు అంగీకరించలేదు. దీంతో గట్టి దెబ్బ పడింది.. మొత్తం 42 సీట్లలో కూటమి 30 సీట్లకే పరిమితమైంది. నెక్స్ట్ గట్టిగా దెబ్బ పడింది. బిహార్‌లో ఈ రాష్ట్రంలో కూడా %చీణా% కూటమి హవా కొనసాగింది. మెజార్టీ సీట్లు NDA ఎగరేసుకుపోయింది. దీంతో కూటమికి కోలుకోలేని దెబ్బ పడింది.అనుకున్నది సాధించలేకపోయినా.. అధికారం చేపట్టకపోయినా.. ఇండియా కూటమి ఈ ఎన్నికల్లో సాధించిన సీట్లు చెప్పకనే చెబుతుంది. అదేంటంటే.. దేశంలో అంతా బీజేపీ మ్యానియా లేదు.. మోడీ మ్యాజిక్ లేదు. సో మరికాస్త కష్టపడితే.. ఇండియా కూటమి అధికారం చేపట్టే అవకాశం లేకపోలేదు. అందుకే అంటారు నిలిచిన ప్రతి బరిలో గెలవడం మాత్రమే ముఖ్యం కాదు. బరిలో ఉండటం ముఖ్యం. అందుకే పదేళ్లుగా అధికారంలో లేకపోయినా.. కాంగ్రెస్ ప్రజల నుంచి దూరం కాలేదు. పోరును ఆపలేదు.. దానికి రిజల్టే.. ఈ రిజల్ట్స్.

## 24 ఏళ్ల పాలనపై సిగ్గుపడాల్సిన అవసరం లేదు..


ఒడిశా:ఒడిశాలో దాదాపు 24 ఏళ్ల పాటు ఏకచత్రాధిపత్యం చెలాయించిన రాష్ట్ర సీఎం, బిజూ జనతాదళ్ (బీజేడీ) అధినేత నవీన్ పట్నాయక్ (నవీన్ పట్నాయక్) జైత్రయాత్రకు బ్రేక్ పడింది. రాష్ట్రంలో గత రెండు దశాబ్దాలకు పైగా ఆధిపత్యం ప్రదర్శించిన ఆయనకు బీజేపీ (%దీఫీ%) ఎట్టకేలకు అడ్డుకట్ట వేయగలిగింది. మంగళవారం వెలువడిన రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో బీజేడీ ఓడిపోయింది. ఈ సందర్భంగా ఓటమిపై నవీన్ పట్నాయక్ తొలిసారి స్పందించారు. పార్టీ 24 ఏళ్ల పాలనపై సిగ్గుపడాల్సిన అవసరం ఉంది. తన పాలనలో రాష్ట్రం అనేక మైలురాళ్లను సాధించింది.బుధవారం సాయంత్రం ఎన్నికల్లో గెలిచిన పార్టీ ఎమ్మెల్యేలతో నవీన్ పట్నాయక్ సమావేశమయ్యారు. 'నేను తొలిసారిగా రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పుడు ఒడిశాలో 70 శాతం మంది దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నారు. ప్రస్తుతం ఆ సంఖ్య 10 చేరింది. వ్యవసాయం, సాగునీటి రంగం, విద్య, వైద్యం, మహిళా సాధికారతకు అధిక ప్రాధాన్యత ఇచ్చాం. పాలనలో మంచి పనితీరు కనబరచడంతోనే ఇప్పుడు రాష్ట్రం ఈ స్థాయిలో ఉంది. గత 24 ఏళ్ల మన ప్రభుత్వ పాలనపై సిగ్గుపడటం లేదు. ఇన్నాళ్లూ ప్రజల కోసం పనిచేశాం. ఇకపై కూడా ప్రజలకు అందుబాటులో ఉంటాం. ఓటమి గురించి బాధపడాల్సిన అవసరం లేదు' అని నవీన్ పట్నాయక్ అన్నారు.

### కమలం చేతిలో ఓటమి

2000లో ఒడిశా సీఎంగా ప్రమాణం చేసినప్పటి నుంచి ఇప్పటి వరకూ 24 ఏళ్ల పాటు సీఎంగా చరిత్ర సృష్టించిన నవీన్ పట్నాయక్ రికార్డుకు బ్రేక్ పడింది. 147 స్థానాలు గల ఒడిశా అసెంబ్లీలో బీజేపీ 78 సీట్లలో విజయఢంకా మోగించింది. బీజేడీ మాత్రం 51 స్థానాలకు మాత్రమే పరిమితమైంది. రెండు స్థానాల్లో పోటీ చేసిన నవీన్ పట్నాయక్ ఒక్క స్థానంలోనే విజయం సాధించారు. కాంగ్రెస్ 14 చోట్ల, సీపీఎం ఒకటి, ముగ్గురు స్వతంత్ర అభ్యర్థులు విజయం సాధించారు.

### నవీన్ పట్నాయక్ పొలిటికల్ హిస్టరీ ఇదే..!

జనతాదళ్ నేత బిజూ పట్నాయక్ తనయుడే నవీన్ పట్నాయక్. బిజూ పట్నాయక్ కూడా ఒడిశా సీఎంగా పని చేసినా.. తండ్రి హయాంలో రాష్ట్రానికి, రాజకీయాలకు దూరంగా ఉన్నారు నవీన్ పట్నాయక్. కవిగా జీవనం సాగిస్తున్న నవీన్ పట్నాయక్.. తన తండ్రి మరణం తర్వాత 1997లో బిజూ జనతాదళ్



పార్టీని ఏర్పాటు చేశారు. 1998లో జరిగిన లోక్‌సభ మధ్యంతర ఎన్నికల్లో బీజేపీతో పొత్తు పెట్టుకుని కేంద్రమంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. 2000లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో బీజేపీ మద్దతుతో బీజేడీ గెలుపొందడంతో నవీన్ పట్నాయక్ కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేసి, తొలిసారి సీఎంగా ప్రమాణం చేశారు. నాటి నుంచి 2004, 2009, 2014, 2019 ఎన్నికల్లోనూ వరుసగా గెలుస్తూ వచ్చారు.

### సీఎం పదవికి పట్నాయక్ రాజీనామా

అయితే 2024లో మాత్రం పరాజయాన్ని చవిచూసిన నవీన్ పట్నాయక్ తన ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు. బుధవారం భవన్‌లో గవర్నర్ రఘుబర్ దాస్‌ను కలిసి తన రాజీనామా లేఖను రాజ్. అక్కడికి వచ్చిన జర్నలిస్టులకు చేయి ఊపి వెళ్లిపోయారు. ఇక రాష్ట్రానికి తదుపరి సీఎం ఎవరన్నదానిపై ప్రస్తుతం ఉత్కంఠ ఏర్పడింది.

### బీజేపీ తొలి ముఖ్యమంత్రి ఎవరు?

ఒడిశా అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించి, తొలిసారి ఆ రాష్ట్ర గడ్డపై అధికారాన్ని చేపట్టబోతోంది. ఈ నేపథ్యంలో బీజేపీ తొలి ముఖ్యమంత్రి ఎవరు అవుతారు? అన్న ఉత్కంఠ కలుగుతోంది. కేంద్ర మాజీ మంత్రి జౌల్ ఓరమ్, బీజేపీ అధికార ప్రతినిధి సంబిత్ పాత్ర, బీజేపీ జాతీయ ఉపాధ్యక్షుడు బైజయంత్ పాండా, కేంద్ర మాజీ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. వీరిలో ఎవరిని సీఎం పీఠం వరిస్తుంది? లేక కొత్త వారికి అవకాశం దక్కుతుందా? అన్నది తేలాల్సి ఉన్నది.

## మోదీ ప్రమాణ స్వీకారం.. దక్షిణాసియా అగ్రనేతలకు ఆహ్వానం




న్యూఢిల్లీ,ప్రస్తుతం బీజేపీ ఉనికిని ఎండియే సర్కారు మరోసారి కొలువుదీరనున్నది. దేశానికి వరుసగా మూడోసారి ప్రధానమంత్రిగా నరేంద్రమోదీ బాధ్యతలు స్వీకరించబోతున్నారు. ఈ నెల 8న ఆయన ప్రమాణస్వీకారం (ప్రమాణోత్సవం) చేయనున్నట్టు విశ్వసనీయ సమాచారం. ఢిల్లీలోని కర్తవ్యపథ్‌లో శనివారం రాత్రి 8 గంటలకు మోదీ ముచ్చటగా మూడోసారి ప్రమాణస్వీకారం చేయించారు. దీనికి సంబంధించిన ఏర్పాట్లు కూడా ఇప్పటికే పెట్టేశారు.మరోవైపు ఈ ప్రమాణ స్వీకారమహోత్సవానికి దక్షిణాసియా అగ్రనేతలను (దక్షిణాసియా అగ్రనేతలు) కేంద్రం ఆహ్వానించినట్లు సమాచారం. బంగ్లాదేశ్, శ్రీలంక, భూటాన్, నేపాల్, మారిషస్ దేశాధినేతలకు ఇప్పటికే ఆహ్వానాలు వెళ్లినట్లు కేంద్ర వర్గాలు తెలిపాయి. ఇక శ్రీలంక అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘే, బంగ్లాదేశ్ ప్రధాన మంత్రి షేక్ హసీనా ఇప్పటికే మోదీ ఆహ్వానాన్ని అంగీకరించారు.మోదీ ఆహ్వానాన్ని అంగీకరించినట్లు శ్రీలంక అధ్యక్షురాలు కార్యాలయ మీడియా విభాగం. శనివారం జరగనున్న తమ అధ్యక్షుడు విక్రమసింఘే హాజరుకానున్నారు. ఈ మేరకు విజయంపై ప్రధాని మోదీకి అభినందనలు తెలిపారు. మరోవైపు బంగ్లాదేశ్ ప్రధాని సైతం శనివారం నాటి హాజరుకానున్నారు. ఈవెంట్ కోసం ఆమె ఒకరోజు ముందే అంటే శుక్రవారమే ఢిల్లీకి చేరుకోనున్నారు.ఇదిలా ఉండగా... కేంద్ర ప్రభుత్వ ఏర్పాటులో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈ సారి ఇతరులపై ఆధారపడాల్సి పరిస్థితి. 2014 తర్వాత తొలిసారి బీజేపీ మేజిక్ ఫిగర్ 272 సీట్లను దాటలేక పోయింది. మంగళవారం వెలువడిన లోక్‌సభ ఎన్నికల ఫలితాల్లో బీజేపీకి సొంతంగా 240 సీట్లు మాత్రమే వచ్చాయి. దీంతో మిత్రపక్షాలతో కలిసి ఎన్డీఏ 292 స్థానాలను కైవసం చేసుకుంది. నేతల మద్దతుతోనే ప్రధానిగా మోదీ కూటమి ప్రమాణ స్వీకారం చేయబోతున్నారు.

## మోదీ ప్రమాణ స్వీకారం అంతా ఢిల్లీలోనే నితీశ్ కుమార్..!

న్యూఢిల్లీ, కేంద్ర ప్రభుత్వ ఏర్పాటులో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈ ఇతరులపై ఆధారపడాల్సి పరిస్థితి. మంగళవారం భారీ లోక్‌సభ ఎన్నికల ఫలితాల్లో కమలం పార్టీకి షాక్ తగిలిన విషయం తెలిసిందే. మ్యాజిక్ ఫిగర్‌ని కూడా దాటలేకపోయింది. దీంతో ఎన్డీయే సహకారం తీసుకుంటే తప్ప ఆ పార్టీ కేంద్రం మరోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేదు. దీంతో ఆలో బీజేపీ తర్వాత అత్యధిక సీట్లు సాధించిన టీడీపీ, బీహార్ సీఎం నితీశ్ కుమార్ (నితీష్ కుమార్) సారథ్యంలో జేడీయూ మద్దతు తప్పనిసరి. దీనితో వారిద్దరినీ కింగ్‌మేకర్‌లుగా అంతా అభివర్ణిస్తున్నారు.అయితే, టీడీపీ అధినేత చంద్రబాబు మాత్రం ఎన్డీయేలోనే ఉంటామంటూ ఇప్పటికే క్లారిటీ ఇవ్వడంతో ఇప్పుడు అంతా నితీశ్ కుమార్ గురించి మాట్లాడుతున్నారు. ఇప్పటికే నాలుగుసార్లకుపైగా ఎన్డీయే కూటమిలో నుంచి బయటకు వచ్చి మళ్లీ కూటమితో చేతులు కలిపిన నితీశ్ ఈసారి ఏం చేస్తారో అంటూ బీజేపీ నేతల్లో ఆందోళన. ఈ నేపథ్యంలో ఆసక్తికర వార్త ఒకటి జాతీయ మీడియాలో తెగ చక్కర్లు కొడుతోంది.జూన్ 8న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రమాణ స్వీకారం చేసే వరకూ నితీశ్ కుమార్ ఢిల్లీలోనే ఉన్నట్లు జేడీ(యూ) వర్గాలు తెలిపినట్లు ఇండియా టుడే నివేదించింది. బుధవారం జరిగిన ఎన్డీయే కూటమి సమావేశానికి నితీశ్ ఢిల్లీ వెళ్లిన విషయం తెలిసిందే. సాయంత్ర మోదీ నివాసంలో జరిగిన సమావేశానికి. ఇక మోదీ స్వీకారం వరకూ ఆయన అక్కడే ఉండేందుకు ఇండియా టుడే అవకాశం. మరో కొత్త ప్రభుత్వంలో నితీష్ కుమార్ మంత్రివర్గం పొందాలని ఆశిస్తున్నట్లు సమాచారం. అదే సమయంలో టీడీపీ సైతం లోక్‌సభలో స్పీకర్ పదవిని దక్కించుకోవాలని ఉవ్విళ్లూరుతోంది. ఈ మేరకు ఇద్దరు నేతలూ పలు డిమాండ్లను మోదీ ముందు ఉంచినట్లు తెలిసింది.బుధవారం ఢిల్లీలో సమావేశమైన ఎన్డీయే భాగస్వామ్య పార్టీల నేతలు తమ కూటమి నేతగా నరేంద్రమోదీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 7న ఎన్డీయే ఎంపీల సమావేశమై తమ నేతగా మోదీని



అధికారికంగా ఎన్నుకుంటారు. ఆ తర్వాత కూటమి నేతలు రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిసి ఈ మేరకు లేఖలు అందించనున్నట్టు హెచ్‌ఏఎం (సెక్యులర్) నేత, బీహార్ మాజీ ముఖ్యమంత్రి జితన్ రామ్ మాంఝీ ఈ సమావేశం తర్వాత తెలిపారు. కొత్త ప్రభుత్వ ఏర్పాటు ప్రక్రియ త్వరలోనే పూర్తవుతుందని జేడీయూ నేత సంజయ్ ఝా ఏర్పాటు.

## బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను కలిసిన ఎమ్మెల్యేలు

సిద్దిపేట : ఎర్రవెల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో బీఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను పలువురు ఎమ్మెల్యేలు మర్యాదపూర్వకంగా కలిశారు. కేసీఆర్‌ను కాలిసిన వారిలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఉన్నారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించినట్లు సమాచారం.

## సంపాదకీయం

**శుక్రవారం 07-06-2024**

# ఫలితాలు ..పాఠాలు

దేశంలో విద్వేష, విధ్వంస రాజకీయాలకు ప్రజలు బుద్ధి చెప్పారు. సొంతంగా 370 స్థానాలు సాధిస్తామని, మిత్రులతో కలిసి 400 మార్కు దాటేస్తామని బీరాలు పలికిన బిజెపికి మంగళవారం నాడు వెలువడ్డ సార్వత్రిక ఎన్నికల ఫలితాలు గొప్ప గుణపాఠం. ఆ పార్టీ గతంలో సాధించిన 303 స్థానాల్లో 64 కోల్పోయింది, సాధారణ మెజారిటీకి ఇవతల 239 దగ్గరే చతికిలపడింది. సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే బలాన్ని కోల్పోయింది. నిరంకుశ బిజెపిని ఓడించి, దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలన్న ఇండియా కూటమి పిలుపునకు ప్రజల మద్దతు లభించింది. అయితే, ఓటర్లు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేంత ఆధిక్యాన్ని ఇవ్వకున్నా%?% 234 స్థానాలతో నిరంకుశత్వాన్ని ఎదిరించే నైతిక బలాన్ని అందించారు. ఉత్తరప్రదేశ్, పంజాబ్, తమిళనాడు, కేరళ ఇతర రాష్ట్రాల్లో ఇండియా బ్లాక్ మంచి ఫలితాలను సాధించింది. నల్ల చట్టాలపై సమరశీలంగా సాగిన రైతుల పోరాటం చాలా స్థానాల్లో కాషాయ దళానికి ప్రతికూలంగా పనిచేసింది. ఉద్వేగం రగిలించి, విద్వేషం విరజిమ్మి ఓట్లు దండుకోవాలన్న బిజెపి దుష్ట పన్నాగం ఫలించలేదు. అయోధ్య రామాలయ నిర్మాణాన్ని తన అధికారం కోసం ఉపయోగించుకోవాలనుకున్న మోడీ కురచబుద్ధిని ప్రజలు మన్నించలేదు. రామాలయం ఉన్న ఫైజాబాద్ లోక్‌సభ నియోజకవర్గంలో బిజెపి ఓడిపోయింది!ఆంధ్రప్రదేశ్‌లో టిడిపి నాయకత్వంలోని కూటమి ఘన విజయం అపూర్వం. వైసిపి ప్రభుత్వ నిరంకుశ విధానాలకు ఇది చెంపపెట్టు. గత ఎన్నికల్లో 151 స్థానాల్లో గెలుపొందిన జగన్ పార్టీ ఈసారి ప్రతిపక్ష హోదాను సైతం కోల్పోయేంత ఘోరంగా ఓడిపోయింది. నిరంకుశ పాలనను, కక్షసాధింపు రాజకీయాలను జనం హర్షించబోరని ప్రజాతీర్పు స్పష్టం చేసింది. మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన ల్యాండ్ టైట్లింగ్ యాక్టు వంటి ప్రజావ్యతిరేక విధానాలను అత్యుత్సాహంతో అమలు చేయడం కూడా వైసిపి పుట్టి ముంచింది. వివిధ రూపాల్లో ప్రజలపై పెను భారాలు మోపడం, రాష్ట్ర రాజధానిపై యూటర్న్ తీసుకోవడం స్థానిక జనాగ్రహానికి గురి చేశాయి. బిజెపి మతోన్మాద, విద్వేష రాజకీయాలను ఎండగట్టకుండా, ఎదిరించకుండా అవకాశవాదంతో వ్యవహరించిన పార్టీలన్నిటికీ ఈ ఎన్నికలు తగిన పాఠమే చెప్పాయి. తెలంగాణలో బిఆర్ఎస్, ఆంధ్రాలో వైసిపి, ఒడిశాలో బిజెడి, జాతీయంగా బిఎస్‌పి ఈ విధంగా దెబ్బ తిన్నాయి. ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగానికి ఉన్మాద శక్తుల నుంచి పెను ప్రమాదం వాటిల్లినప్పుడు- గోడ మీద పిల్లి వాటం హానికరం. రాష్ట్రంలో అధికారంలోకొచ్చిన చంద్రబాబు ప్రభుత్వంపై ఎంతో గురుతరమైన బాధ్యత ఉంది. విభజన ఆంధ్రప్రదేశ్‌కి కేంద్ర ప్రభుత్వం చట్టబద్ధంగా ఇచ్చిన హామీలన్నిటినీ అమలు చేస్తే చూస్తేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. నవ్యాంధ్రప్రదేశ్ ఏర్పడి పదేళ్లయినా ఆ హామీలను నెరవేర్చడంలో శ్రద్ధ కూడా బిజెపి ప్రభుత్వం ఇసుమంత చూపలేదు. గుప్పెడు మట్టి చెంబుడు నీరుతోనే మోడీ వితరణ ఆగిపోయింది. ప్రత్యేక హోదా, వెనకబడిన ప్రాంతాలకు నిధులు, విశాఖ రైల్వే జోన్, కడప స్టీలుప్లాంటు, పోలవరం ప్రాజెక్టు వంటి నిర్మాణ కార్యక్రమాలు చేపడితేనే రాష్ట్రానికి భవిష్యత్తు. ఈ ప్రకటిత పనులను బిజెపి విస్మరించిన గతంలో చంద్రబాబు, తరువాత జగనూ పల్లెత్తు మాటనకుండా ఈ పదేళ్లూ దాని అడుగులకు మడుగులొత్తారు. కొత్త ప్రభుత్వం ఆ తరహాలో కాక, గట్టిగా పోరాడి, రాష్ట్ర హక్కులను సాధించాలి. అయితే, రాష్ట్రానికి అన్యాయం చేసిన బిజెపి లోక్‌సభ, ఎనిమిది శాసనసభ స్థానాలతో ఇక్కడ అధికారం పొందడం ఓ విధంగా ప్రమాద ఘంటిక. విశాఖ ఉక్కు కర్మాగారాన్ని, పోర్టులను, సహజ వనరులను అందించడానికి ధారాదత్తం చేసే ప్రణాళికతో మోడీ ప్రభుత్వం చాలా కాలంగా పనిచేస్తోంది. ఎంపిక చేసుకున్న క్షేత్రాల్లో విద్వేషం రగిల్చే ప్రయత్నాలూ చేసింది. టిడిపి %-% జనసేన కల్పించిన చోటుతో కాషాయ పరివారం ఇప్పుడు రాష్ట్రంలో 'అధికార' స్థానం పొందింది. ఇది తన ఆఫర్ సేవని, విద్వేష కార్యకలాపాలను కొనసాగించడానికి అవకాశంగా వాడుకోవచ్చు. వీటన్నిటి పట్ల అప్రమత్తంగా ఉంటూనే, విజయ హామీలను అమలు చేసేందుకు, విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేట్‌గా విరమింపచేయడానికి, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి చంద్రబాబు ప్రభుత్వం కృషి చేయాలి. పాలకులు ఎవరైనా సరే, ప్రజాపక్షంగా వ్యవహరించేలా ప్రజాసంఘాలూ, మేధావులూ తమ పాత్రనీ, అప్రమత్తతనీ కొనసాగించాలి.

# సంకీర్ణ రాజకీయాలను మోడీ అలవర్చుకోవాలి !



న్యూఢిల్లీ,సార్వత్రిక ఎన్నికల ఫలితాలు బిజెపికి ముఖ్యంగా మోడీ ద్వయానికి ఓ హెచ్చరిక లాంటివి. తమకు తిరుగులేదని వ్యవహరిస్తున్న ఈ ఇద్దరు నేతలకు ఫలితాలు మింగుడు పడనివే. 400 సీట్ల లక్ష్యంతో ఎన్నికల సమరంలో దూకిన వీరు కనీస మద్దతును కూడా తెచ్చుకోలేక పోయారు. దీంతో అసలు సిసలు ఎన్‌డిఎ ప్రభుత్వం ఇప్పుడు ఏర్పడబోతోంది. ఓ రకంగా చెప్పాలంటే ఈ ఇద్దరూ సంకీర్ణ ప్రభుత్వానికి కొత్త. గత రెండు పర్యాయాలు పూర్తి మెజార్టీతో పాలన చేపట్టిన మోడీ ద్వయం, ఎన్‌డిఎ మిత్రపక్షాలను పురుగుల్లా చూశారు. వారికి పెద్దగా ప్రాధాన్యం ఇవ్వలేదు. పార్లమెంట్ లోపలా, బయటా వారికి విలువ ఇవ్వలేదు. కానీ ఇప్పుడలా కాదు. సంకీరణ ప్రభుత్వం ఏర్పాటులో అందరి అభిప్రాయాలను తీసుకుని ముందుకు సాగాల్సి ఉంటుంది. అలాగే ఎందుకింత తక్కువగా సీట్లు సాధించారో కూడా చర్చించాలి. ప్రజలు క్షేత్రస్థాయిలో పడుతున్న ఇబ్బందులను ఈ ఇద్దరూ ఏనాడూ చర్చించలేదు. పార్టీ వేదికలపైనా ప్రస్తావించలేదు. తాము పట్టిన కుందేటికి మూడే కొమ్ములు అన్నచందంగా ముందుకు సాగారు. నిర్ణయం ఏకపక్షంగా తీసుకోవడం, అమలు చేయడం చేశారు. జిఎస్టీని అద్భుతమైన బ్రహ్మపదార్థంగా చూపారు. దానివల్ల సామాన్యులు పడుతున్న ఇబ్బందులను పక్కన పెట్టారు. ఇన్‌కమ్ టాక్స్ బాధలను పట్టించుకోలేదు. పెరుగుతున్న ద్రవ్యోల్బణం గురించి చర్చించలేదు. అలాగే ధరల పెరుగుదల, మందుల ధరల పెరుగుదలను పట్టించు కోవడం లేదు. ఈ దేశంలో ఏం జరిగినా మాకెందుకులే అన్న రీతిలో పాలన సాగింది. ఇప్పుడీ వ్యవహారాలు సాగకుండా ఎన్‌డిఎ నేతలు కట్టడి చేయాలి. అసలుసిసలు సమస్యలపై నిర్మాణాత్మక దృష్టి పెట్టాలి. ముందుగా పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం నెలకొల్పాలి. పార్టీ ఎంపిల అభిప్రాయాలను తీసుకోవాలి. పార్లమెంటులో విపక్షాల చర్చలకు ప్రాధాన్యం ఇవ్వాలి. నిర్ణయాలపై పార్లమెంటులో సమగ్రంగా చర్చించ డం అలవర్చుకోవాలి. ఇకపోతే విపక్షం కూడా ఇప్పుడు బలంగా ఉంది. గతంలో లాగా ఇష్టం వచ్చినట్లు చేద్దామంటే కుదరదు. ఎన్‌డీఏ కూటమి మరోసారి విజయం సాధించినా..పెద్దగా తమకు బలం లేదని, తాము సంకీర్ణ ప్రభుత్వాన్ని నడుపుతున్నామని నరేంద్ర మోదీ గుర్తుంచుకుని పాలన సాగించాలి. ఇకపోతే మూడోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టడం ద్వారా మోడీ తొలి ప్రధాని నెహ్రూ రికార్డు సమం చేయను న్నారు. ఈ క్రమంలో ఆనాడు నెహ్రూ సాధించిన విజయాలను గుర్తించి అందులో కొన్నయినా సాధించ గలగాలి. నదుల అనుసంధానం, వ్యవసాయ పురోభివృద్ధి, ప్రాజెక్టుల నిర్మాణం వంటి విషయాల్లో గట్టి నిర్ణయాలు తీసుకోవాలి. మిత్రపక్షాల సాయంతోనే బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఏర్పడింది కనుక వారి మాటలకు విలువ ఇవ్వాలి. అలాగే బిజెపిలోని ఎంపిలకు, సిఎంలకు విలువ ఇవ్వాలి. ఉమ్మడి నిర్ణయాలతో ముందుకు సాగడం మోడీ అలవర్చుకోవాలి. నీతి ఆయోగ్‌ను బలోపేతం చేయాలి. కేంద్ర రాష్ట్రాల మధ్య సంబంధాలను మెరుగు పర్చాలి. రాష్ట్రాలకు చట్టబద్ధంగా ఇవ్వాల్సిన నిధులు విడుదల కావాలి. అభివృద్ధికి సంబంధించిన పనులను వేగాంగా అమలు చేయడం అలవర్చుకోవాలి. ప్రజాస్వామ్య దేశంలో ప్రజల సంక్షేమం అన్నది ఉమ్మడిగా నిర్ణయించి ముందుకు సాగాల్సి ఉంది. పార్లమెంటులో సమస్యలపై చర్చించ లేదు. నీతి ఆయోగ్‌లోనూ ప్రధాని ప్రసంగానికే పెద్దపీట వేస్తున్నారు. హాజరైన సిఎంలు ప్రస్తావించిన అంశాలపై చర్చించడం లేదా, తదుపరి చర్యలు కానరావడం లేదు. మొత్తంగా దేశంలో కేంద్రంలో బిజెపి అధికారంలో ఉన్న కారణంగా ఇంతకాలం సమావేశాలు, చర్చలు అన్నవి తూతూ మంత్రంగా సాగాయి. సమావేశాలు, చర్చలు అమలు చేస్తున్న కార్యక్రమాలు ప్రజల ఇష్టాఇష్టాలతో సంబంధం లేకుండా సాగాయి. అనేక సందర్భాల్లో నీతి ఆయోగ్ సమావేశాల్లో అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు వివిధ సమస్యలపై నేరుగానే ప్రశ్నించారు. ఆయా రాష్ట్రాల సమస్యలను దేశం దృష్టికి తీసుకెళ్లారు. అయినా లాభం లేకపోవడంతో ఇక సమావేశాలకు హాజరు కావడం దండగ అన్న భావనలో ఉన్నారు. నీతి ఆయోగ్ ప్రారంభించి సమయంలో కనిపించిన స్ఫూర్తి లోపించింది. నీతి ఆయోగ్ ఏర్పాటు దశలో ప్రధాని మోడీ ఆనాడు చేసిన ప్రకటనకు భిన్నంగా ఈ పదేళ్లుగా నీతి తప్పిన ఆయోగ్‌గా అవతరించింది. సహకార సమాఖ్య సూత్రాలకు అనుగుణంగా మొత్తం దేశాన్ని ముందుకు తీసుకెళ్లాలంటే ఆయా రాష్ట్రాలకు తగిన గౌరవం ఇచ్చి వారిని కూడా ఇందులో భాగస్వాములను చేయాల్సి ఉంది. రాష్ట్రాలను కలుపుకుని ముందుకు సాగాల్సిన కేంద్రం ఆ దిశగా పనిచేయడం లేదు. మళ్లీ పాతపద్ధతిలోనే సాగుతామంటే ఇప్పుడు కుదరదని మోడీ గుర్తించాలి. రాష్ట్రాల సిఎంలకు ప్రాధాన్యం ఇవ్వాలి. వారిచ్చే విలువైన సూచనలకు ప్రాధాన్యం ఇవ్వాలి. వివిధ సమస్యలపై ప్రజలు అనేక సందర్భాల్లో తమ నిరసనలు వ్యక్తం చేస్తున్నా పట్టించుకోవడం లేదు. ఎంపిలు,ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, గవర్నర్ వ్యవస్థ ఇలా ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడం బదులు నానాటికి దిగజారుస్తున్నాయి. ప్రజల డబ్బు నీళ్లప్రాయంగా ఖర్చవుతోంది. రాజకీయాల్లో ఎదుటి పక్షాలను ఢీకొట్టేందుకు తమ తెలివిని ఉపయోగిస్తున్న పాలకులు ప్రజల సమస్యలు పరిష్కరించడంలో శ్రద్ధ చూపడం లేదు. ఈ దశలో ఇలాంటి ప్రజాస్వామ్యం కొనసాగితే మరో 75 ఏళ్లయినా మన భారత్ రాత మారదు. రాజకీయ సంస్కరణలు రావాలి. పాలకుల తీరులో మార్పు రావాలి. ప్రజాధనం వృథా ఖర్చులకు కళ్లెం పడాలి. ముక్కుపిండి వసూలు చేస్తున్న పన్నులను పాలకుల విలాసాలకు ఖర్చు చేసుకుంటున్నారు. రాజ్యాంగం ఏ మేరకు ఎంతవరకు అమలు సాధించామన్నది పాలకులుగా రాజకీయ పార్టీల నేతలు మననం చేసుకోవాలి. అందరికీ సమ న్యాయం అందుతుందా అన్నది చూడాలి. ఉమ్మడి నిర్ణయాలతోనే ఇది సాధ్యమవుతుంది. అందువల్ల మోడీ ద్వయం ఇక సంకీర్న పాలనకు మానసికంగా సిద్ధపడి ముందుకు సాగాలి. గతంలో లాగా ఏకపక్ష నిర్ణయాలు తగవని గుర్తించాలి. ప్రజల కోణంలో నిర్ణయాలు ఉండాల్సిందే. ఎన్‌డిఎ పక్షాలు కూడా పాలనపై పట్టు తప్పకుండా నిఘా పెట్టాలి.

# తన శైలిని మార్చుకుని సంకీర్ణాన్ని మోదీ నడిపించగలరా?



న్యూఢిల్లీ: ఒకవైపు ఓట్లు తగ్గిపోయాయి. గతంకంటే గణనీయంగా సీట్లు తగ్గిపోయాయి. కనీసం మెజార్టీ కూడా సొంతగా సాధించలేని పరిస్థితి. భాగస్వామ్యపక్షాలపైనే ప్రభుత్వ మనుగడ ఆధారపడి ఉన్న నేపథ్యం! కానీ.. ఫలితాలు వెలువడిన సాయత్రం మాట్లాడిన మోదీ.. వాస్తవాలను మరుగునపర్చి.. మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శించారన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. 'జనతా జనార్దన్' తమకు అపూర్వరీతిలో మూడోసారి అవకాశం ఇచ్చారని గర్వంగా ప్రకటించుకున్నారు. దీన్ని పరిశీలించిన రాజకీయ విశ్లేషకులు.. నమ్రత, ఆత్మశోధన అనేవి మోదీ డీఎన్‌ఏలో లేవేమోనన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.నిజానికి ఎన్డీయే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు అవసరమైన సంఖ్యాబలం కలిగి ఉన్నా.. దేశ ప్రజలు బీజేపీని, దాని హిందూత్వ వాదాన్ని సాధ్యమైనంత మేరకు తిరస్కరించారన్నది తిరుగులేని వాస్తవం. అయితే.. గత పదేళ్లు మోదీ మాటే వేదంగా నడిచింది. పేరుకు సంకీర్ణ ప్రభుత్వమే అయినా.. దానికి పేరుకు బీజేపీ నాయకత్వం వహించినా.. నిజానికి చెల్లుబాటైన మాట మాత్రం మోదీ, అమిత్‌షాలదేననడంలో సందేహం లేదని విశ్లేషకులు చెబుతున్నారు. ఇప్పుడు సీన్ మారిపోయింది. మోదీ మాటే వేదంగా నడిచే పరిస్థితి లేదు.సంకీర్ణ భాగస్వామ్య పక్షాల్లో చంద్రబాబు నాయుడు, నితీశ్‌కుమార్ కింగ్‌మేకర్లుగా అవతరించారు. ఇప్పుడు ప్రభుత్వ మనుగడ నిస్సందేహంగా టీడీపీ, జేడీయూ నేతల చేతిల్లోనే ఉన్నది. అయితే.. ఇతర పార్టీలను చీల్చి, తమవైపు తిప్పుకొనే అప్రజాస్వామిక చర్యలకు బీజేపీ పాల్పడితే కథ వేరుగా ఉంటుందేమో కానీ ఇప్పటికైతే ఇదే వాస్తవం. చాలా మంది రాజకీయ విశ్లేషకులు అందుకు ఉన్న అవకాశాలను కొట్టిపారేయడం లేదు కూడా. దీన్ని పక్కన పెడితే.. ఈ పదేళ్లు నడిచిన తీరుగానే కొత్త సంకీర్ణ ప్రభుత్వాన్ని కూడా నడిపిస్తామంటే మోదీ ప్రభుత్వానికే ఎసరు వచ్చే అవకాశాలు ఉంటాయని చెబుతున్నారు. మోదీ రాజకీయ జీవితంలో ఎదుర్కొంటున్న తొలి సంకీర్ణ ప్రభుత్వం సజావుగా సాగాలంటే మోదీ ముందుగా నమ్రత, అణకువ వంటి తన డిక్షనరీలో లేని పదాలను నేర్చుకోవాల్సి ఉంటుందని, వాటిని పాటించాల్సి ఉంటుందని చెబుతున్నారు.మోదీ ఇంత వరకూ ఏ ఎన్నికలోనూ ఓటమిపాలవలేదు. మోదీ గతం కంటే భారీ విజయాలను బీజేపీకి సాధించి పెట్టారు. దాంతో గత పదేళ్లలో పార్టీ శ్రేణులు, ఆయన భక్తుల దృష్టిలో అవతార పురుషుడుగా మారారు. మీడియా మద్దతు, తిరుగులేని డబ్బు శక్తితో పార్టీలో మరెవరూ ప్రశ్నించలేని స్థితిని పొందారు. అయితే.. 2024 ఎన్నికలు ఓట్లు రాబట్టగలిగే మోదీ చరిష్మాకు గండి కొట్టడమే కాదు.. తన భాగస్వామ్య పక్షాలతో అణకువతో ఎలా వ్యవహరించాలో కూడా గుణపాఠం చెప్పాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రత్యేకించి చంద్రబాబు నాయుడు, నితీశ్‌కుమార్, ఆఖరుకు ఏక్‌నాథ్ షిండే వంటివాళ్లతో వ్యవహరించే సమయంలో సమన్వయంతో నడవాల్సి ఉంటుందని చెబుతున్నారు. మోదీ వంటి వ్యక్తికి ఇది అంత సులభమైంది కాదని, తీవ్ర ఇబ్బందికరమైన అంశమేనని అంటున్నారు.ఒక్కసారి 1999కి వెళితే.. ప్రధానిగా ఉన్న అటల్ బిహారి వాజ్‌పేయి లోక్‌సభలో ఒక్క ఓటు తేడాతో అవిశ్వాస తీర్మానం నెగ్గింది. అప్పటి ఎన్డీయే ప్రభుత్వం నుంచి జయలలిత వైదొలగడంతో అవిశ్వాస తీర్మానంలో పదవి కోల్పోయిన ఏకైక ప్రధానిగా వాజ్‌పేయి నిలిచారు. కానీ.. తదుపరి ఎన్నికల్లో విజయం సాధించిన వాజ్‌పేయి.. అదే చిరునవ్వులు చిందిస్తూ ప్రభుత్వాన్ని ఐదేళ్లూ నడిపించారు. ఆయనలో ఉన్న ఇచ్చిపుచ్చుకునే ధోరణి.. ఆయనను కాపాడిందనే అభిప్రాయాలు ఉన్నాయి.మన్మోహన్ సింగ్ కూడా రెండు యూపీఏ ప్రభుత్వాలను 2004 నుంచి 2014 వరకు నడిపారు. 2009లో మద్దతు ఉపసంహరించిన సీపీఎం మినహాయిస్తే.. అందరు భాగస్వామ్యపక్షాలను మేనేజ్ చేసుకోగలిగారు.ప్రస్తుత ఫలితాల నేపథ్యంలో భాగస్వామ్యపక్షాలపై ప్రత్యేకించి ఏపీకి చెందిన తెలుగుదేశం పార్టీ, బీహార్‌కు చెందిన జనతాదళ్ (యునైటెడ్)పై మోదీ అధికంగా ఆధారపడాల్సి వస్తున్నది. ఈ రెండు పార్టీల నేతలు చంద్రబాబు నాయుడు, నితీశ్‌కుమార్ తమకంటూ కొన్ని రాజకీయ ఆకాంక్షలు కలిగి ఉన్నవారే. తాను బీజేపీకి మద్దతు ఇవ్వడంలో దృఢంగా ఉంటానని, అయితే రాబోయే ఎన్నికల్లో తన బద్ధ శత్రువైన జగన్‌మోహన్‌రెడ్డిని ఓడించడంలో తనకూ పూర్తి సహకారం ఇవ్వాలని చంద్రబాబు కోరుతున్నారు. తాను బీజేపీ వెంటే ఉంటానని చంద్రబాబు చెబుతున్నా.. ఆయన సమస్యాత్మకమేనని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇవ్వనందుకు నిరసనగా ఎన్డీయే నుంచి బయటకు రావడమే కాకుండా.. మోదీ ప్రభుత్వంపై టీడీపీ అవిశ్వాస తీర్మానాన్ని కూడా ప్రతిపాదించిందని వారు గుర్తు చేస్తున్నారు. ఎన్డీయే ప్రభుత్వానికి ఆయన పెడుతున్న డిమాండ్లపై కొంత సందేహాలు కూడా వ్యక్తమవుతున్నాయి. ఇక నితీశ్‌కుమార్ విషయానికి వస్తే.. చంద్రబాబుకంటే పెద్ద డేంజర్ ఆయనే. రాత్రికి రాత్రే శిబిరాలు మార్చేయడంలో ఆయన చరిత్ర దేశానికి తెలియనిది కాదు.అందులోనూ రాష్ట్ర ప్రయోజనాలకంటే వ్యక్తిగత ప్రయోజనాల దృష్ట్యా ఎక్కువ ఆలోచించే రకమని చెబుతారు. ఎన్డీయే నుంచి బయటకు వచ్చి, బీజేపీకి వ్యతిరేకంగా కూటమిని నిర్మించి, అదే కూటమిని వదిలిపెట్టి మళ్లీ ఎన్డీఏ పంచన చేరారు నితీశ్. వాస్తవానికి పదే పదే కూటములు మార్చే నితీశ్‌ను ఈసారి బీహారీలు శిక్షిస్తారనే అభిప్రాయాలు బలంగానే వ్యక్తమయ్యాయి. కానీ.. బీజేపీ సంఖ్యలోనే జేడీయూ కూడా 12 సీట్లు గెలుచుకున్నది. ఇప్పుడు నితీశ్ మరోసారి అలగకుండా చూసుకోవాల్సిన అనివార్యత మోదీపై ఉన్నది. కానీ.. నితీశ్‌ను సంతృప్తిపర్చడం ఎవరికీ సాధ్యం కాదని విశ్లేషకులు తేల్చి చెబుతున్నారు. వాస్తవానికి కేంద్రంలో నితీశ్‌కు పెద్ద పెద్ద కలలే ఉన్నాయి. ఒకనాడు నితీశ్ ప్రధాని అభ్యర్థిగా కూడా ప్రచారంలో ఉన్నారు. మళ్లీ ఆయనలో ప్రధాని కావాలన్న కోరిక కలుగదన్న నమ్మకమేంటన్న ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. అలాంటిదేమీ లేదని ఇప్పటికి భావించినా.. నితీశ్‌కుమార్‌ను నమ్మడం కష్టమేనని ఢిల్లీ రాజకీయ వర్గాలు చెబుతుంటాయి. ఈయనతో కూడా మోదీ చాలా చాకచక్యంగా వ్యవహరించాల్సి ఉంటుందని అంటున్నారు.ఏ సమయంలోనైనా మోదీ విధానాలను ఎన్డీయే భాగస్వామ్యపక్షాలు, ప్రత్యేకించి చంద్రబాబు, నితీశ్‌కుమార్ తిరస్కరించేందుకు అవకాశాలు లేకపోలేదని అంటున్నారు. ప్రత్యేకించి మోదీ దుందుడుకు హిందూత్వ విధానాలను, మైనార్టీ వ్యతిరేకతను చంద్రబాబు, నితీశ్ సమర్థించే అవకాశాలు ఉండబోవని మాత్రం స్పష్టం చేస్తున్నారు. తన ఆనుయాయులైన గౌతం అదానీ వంటి బడా పెట్టుబడిదారులకు అనుకూలంగా యథేచ్ఛగా వ్యవహరించే వైఖరిని చంద్రబాబు, నితీశ్ ఎంత మేరకు

# లోక్‌సభ విజేతల రికార్డుల మోత

న్యూఢిల్లీ, లోక్‌సభ ఎన్నికల్లో బంపర్ మెజారిటీలు సాధించిన వారి గురించి చర్చ ఇప్పుడు హాట్‌టాపిక్‌గా మారాయి. కొందరు అభ్యర్థులు లక్షల్లో మెజార్టీలు అందుకున్నారు. ఎవరూ ఊహించని విధంగా మెజారిటీలతో రికార్డులను సొంతం చేసుకున్నారు. మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో బీజేపీ నేత శంకర్ లాల్వానీకి ఏకంగా పది లక్షల 8వేల 77 ఓట్ల మెజారిటీ వచ్చింది. ఇది దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఇక్కడ నాటకీయ పరిణామాల మధ్య కాంగ్రెస్ అభ్యర్థి అక్షయ్ కాంతిరామ్ తన నామినేషన్‌ను ఉపసంహరించుకున్నారు. ఈ పరిస్థితుల్లో కాంగ్రెస్ అభ్యర్థి బరిలో లేకపోవడంతో, కాంగ్రెస్ అభిమానులు, కార్యకర్తలు నోటాకు ఓటేశారు. నోటాకు రెండు లక్షల 18వేల 676 ఓట్లు పడటం రికార్డు. మెజారిటీ ఒక రికార్డు అయితే, నోటాకు ఇన్ని ఓట్లు రావడం మరో రికార్డు. అసోంలోని ధుబ్రిలో రకీబుల్ హుస్సేన్‌కు కూడా ధమాకా మెజారిటీ వచ్చింది. ఆయనకు ఏకంగా పది లక్షల 12వేల 476 ఓట్ల మెజారిటీ వచ్చింది. ఈయన ఏకంగా ఆలిండియా యునైటెడ్ డెమొక్రటిక్ ఫ్రంట్ అధినేత బద్రుద్దీన్ అజ్మల్‌పై ఈ స్థాయిలో గెలుపొందడం హైలైట్. మధ్యప్రదేశ్ ప్రజలు మామాజీ అని పిలుచుకునే మాజీ సీఎం శివరాజ్‌సింగ్ చౌహాన్‌కు ప్రజాదరణ ఏమాత్రం తగ్గలేదని రుజువైంది. విదిశ నుంచి పోటీచేసిన మామాజీకి ఏకంగా ఎనిమిది లక్షల 21వేల 408 మెజారిటీ వచ్చింది. ఇందుకు బీజేపీ హవా కూడా కారణమైంది. గుజరాత్ నవసారి నుంచి పోటీచేసిన అఖీ పాటిల్ ఏకంగా ఏడు లక్షల 73వేల 551 ఓట్ల మెజారిటీ సాధించారు.ఇక కేంద్ర హోం మంత్రి, బీజేపీ అగ్రనేతల్లో ఒకరైన అమిత్ షా, బంపర్ విక్టరీ కొట్టారు. గాంధీనగర్ నుంచి బరిలోకి దిగిన అమిత్ షాకు ఏకంగా ఏడులక్షల 44వేల 716 ఓట్ల మెజారిటీ వచ్చింది. ఎన్నికల ప్రచారంలో దేశమంతటా ప్రచారం చేసినా, తన నియోజకవర్గానికి పెద్దగా సమయం కేటాయించలేదు. అయినా గాంధీనగర్ ప్రజలు ఆయన్ను రికార్డుస్థాయిలో ఆశీర్వదించారు. బెంగాల్ సిఎం మమతా బెనర్జీ అల్లుడు, టిఎంసి నాయకుడు అభిషేక్ బెనర్జీ భారీ విక్టరీ కొట్టారు. డైమండ్ హార్బర్ నుంచి ఆయన పోటీచేసిన అభిషేక్ బెనర్జీకి ఏడు లక్షల 10వేల 930 ఓట్ల మెజారిటీ వచ్చింది. ఇక తెలుగురాష్ట్రాల్లో బంపర్ మెజారిటీలో కొత్త రికార్డు నమోదైంది. సీనియర్ నాయకుడు జానారెడ్డి కొడుకు రఘువీర్ రెడ్డికి నల్గొండలో ఏకంగా ఐదు లక్షల 59వేల 905 ఓట్ల మెజారిటీ వచ్చింది. కాంగ్రెస్‌కు కంచుకోటవంటి నల్గొండలో ఆయనకు తిరుగులేని మెజారిటీ వచ్చింది. ఇప్పటిదాకా తెలుగు రాష్ట్రాల్లో జగన్‌కు 2011 కడప లోక్‌సభ ఉపఎన్నికలో 5.43 లక్షల మెజారిటీ వచ్చింది. ఆ మెజారిటీని రఘువీర్ రెడ్డి అధిగమించారు.

# హిందీ రాష్ట్రాల్లో ఎదురు దెబ్బలు

న్యూఢిల్లీ : సొంత బలంతో ముచ్చటగా మూడోసారి అధికారంలోకి రావాలని ఆశించిన కమలదళానికి పరాభవం తప్పలేదు. నరేంద్ర మోడీ ప్రధాని పదవిని అధిష్టించాలంటే మిత్రపక్షాల మద్దతు తప్పనిసరైంది. సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ సొంతంగా 370 స్థానాలు గెలుచుకుంటుందని, ఎన్డీఏ కూటమి 400కు పైగా స్థానాలు సాధించి అఖండ విజయాన్ని సొంతం చేసుకుంటుందని బీరాలు పలికిన కమలనాథులు ఖంగుతిన్నారు. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు అవసరమైన మ్యాజిక్ ఫిగర్ 272ని కూడా బీజేపీ చేరుకోలేకపోయింది. గత ఎన్నికల్లో 353 స్థానాలు సాధించిన ఎన్డీయే కూటమి ఇప్పుడు 300 స్థానాలు గెలుచుకోవడమే కష్టమైపోయింది. మోడీ-షా ద్వయం ఇమేజ్ బీజేపీకి ఓట్ల వర్షం కురిపించలేకపోయింది. కీలక రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్‌లో ఆ పార్టీని అయోధ్య రామయ్య ఆదుకోలేదు. యూపీ, రాజస్థాన్, పశ్చిమ బెంగాల్, మహారాష్ట్ర, హర్యానాలో కాషాయ పార్టీకి ప్రజలు కషాయం తాగించి చేదు అనుభవాన్ని రుచి చూపించారు. ఈ రాష్ట్రాల నుంచి గతంలో గెలుచుకున్న స్థానాల్లో సగం స్థానాలను కూడా ఆ పార్టీ ఈసారి దక్కించుకోలేదు. గుజరాత్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, బీహార్ రాష్ట్రాలు బీజేపీ పరువు కాపాడాయి. దక్షిణాదిలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఆదుకున్నాయి. రాజధాని ఢిల్లీలో బీజేపీ క్లీన్‌స్వీప్ చేసింది. ఈ విజయాలు లేకుంటే కేంద్రంలో ఇండియా బ్లాక్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి ఉండేది. కాంగ్రెస్‌తో ప్రధాన పోటీ ఉన్న చోట్ల బీజేపీ కొంతమేర నష్టపోయింది. గత పది సంవత్సరాల కాలంలో ఈ విధంగా కాంగ్రెస్ చేతిలో బీజేపీకి ఎదురు దెబ్బలు తగలడం ఇదే మొదటిసారి.ఉత్తరప్రదేశ్ ఫలితాలు అందరినీ ఆశ్చర్యపరిచాయి. 80 లోక్‌సభ స్థానాలు ఉన్న ఈ రాష్ట్రంలో రామమందిర నిర్మాణం తమకు కలిసొస్తుందని, రాష్ట్రంలో క్లీన్‌స్వీప్ చేస్తామని బీజేపీ నేతలు ఆశించారు. అయితే వారి కలలు కల్లలయ్యాయి. యోగి డబుల్ ఇంజిన్ మంత్రం పారలేదు. కమలదళం జోరుకు ఇండియా కూటమి కళ్లెం వేసింది. బీజేపీ కంటే సమాజ్‌వాదీ-కాంగ్రెస్ బ్లాక్‌కే ఎక్కువ స్థానాలు లభించాయి. రైతు నేత చౌదరి చరణ్‌సింగ్‌కు భారతరత్న ప్రకటించడం ద్వారా రాష్ట్రీయ లోక్‌దళను ప్రతిపక్ష కూటమి నుంచి వేరుచేసినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయింది. సుహేల్‌దేవ్ భారతీయ సమాజ్ పార్టీ, అప్నాదళ్ (సోనేలాల్), నిషాద్ పార్టీ వంటి చిన్నా చితకా పక్షాలతో జట్టు కట్టి గోదాలో దిగినా చతికిలపడాల్సి వచ్చింది. ఇప్పటి వరకూ బీజేపీకి అండగా నిలిచిన గుజ్జర్లు, రాజ్‌పుట్‌లు, బ్రాహ్మణులు ఈసారి దూరమయ్యారు. మరోవైపు ఆర్థిక పరిస్థితులు, రైతు కష్టాలు వంటి అంశాలను లేవనెత్తడం ద్వారా సమాజ్‌వాదీ, కాంగ్రెస్ పార్టీలు ఓటర్ల మెప్పు పొందాయి. మందిర నిర్మాణం జరిగిన అయోధ్యలో (ఫైజాబాద్) కూడా బీజేపీ ఓటమి పాలైంది. బీజేపీ పాలనలో రాజ్యాంగ, ప్రజాస్వామ్య సంస్థలను ఏ విధంగా నిర్వీర్యం చేసిందీ ప్రజలకు వివరించడంలో ప్రతిపక్షాలు విజయం సాధించాయి. కులగణన అంశం కూడా ఇండియా బ్లాక్‌కు కలిసొచ్చింది. రాయబరేలీలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నాలుగు లక్షలకు పైగా ఓట్ల ఆధిక్యతతో విజయం సాధించారు. కేరళలోని వయనాడ్ నుంచి కూడా ఆయన గెలుపొందారు. నెహ్రూ-గాంధీ కుటుంబానికి కంచుకోట అయిన అమేథీలో కాంగ్రెస్ అభ్యర్థి చేతిలో కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ పరాజయం పాలయ్యారు. 2019 ఎన్నికల్లో యూపీలో సమాజ్‌వాదీ, బీఎస్పీ, ఆర్‌ఎల్‌డీ పార్టీలు కూటమిగా ఏర్పడి పోటీ చేసినప్పటికీ బీజేపీ 62 స్థానాలు గెలుచుకుంది. 2014లో అప్నాదళ్‌తో కలిసి పోటీ చేసి 73 స్థానాలు కైవసం చేసుకుంది. అయితే ఈసారి మాత్రం బాగా నష్టపోయింది. 2022 శాసనసభ ఎన్నికల్లో ప్రారంభమైన పతనం ఇప్పుడూ కొనసాగింది. ముస్లింలు, బీసీలు..ముఖ్యంగా యాదవులు ఇండియా బ్లాక్‌కే ఓటేశారు. బీఎస్పీకి ఓటేసే దళితులు కూడా ఈసారి ఇండియా బ్లాక్ పక్షాన నిలిచారు. 2014, 2019 ఎన్నికలతో పోలిస్తే వారణాసిలో ప్రధాని మోడీ మెజారిటీ సైతం తగ్గిపోయింది.తమిళనాడులో ఇండియా బ్లాక్ ఘన విజయాలు నమోదు చేసింది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు అన్నామలై పరాజయాన్ని చవిచూశారు. అన్నా డీఎంకే అడ్రస్ గల్లంతైంది. మహారాష్ట్రలోనూ బీజేపీ ఎత్తుగడలు పారలేదు. శివసేన, ఎన్సీపీ వంటి ప్రధాన పార్టీలను చీల్చి రాజకీయ లబ్ది పొందుదామని ఆశించిన ఆ పార్టీకి నిరాశ తప్పలేదు. ఏక్‌నాథ్ షిండే రూపంలో శివసేనను, అజిత్ పవార్ రూపంలో ఎన్సీపీని చీల్చి రాజకీయంగా లబ్ది పొందుదామని ఆశించినా ఫలితం లేకపోయింది. ఠాక్రే నేతృత్వంలోని శివసేన, శరద్ పవార్ నాయకత్వంలోని ఎన్సీపీ, కాంగ్రెస్ పార్టీలతో ఏర్పడిన మహా వికాస్ అఘాడీ మంచి ఫలితాలు సాధించింది. పశ్చిమ బెంగాల్‌లోనూ ప్రతిపక్షాలదే పైచేయి అయింది.

# మోదీపై ప్రజలకు సంపూర్ణ విశ్వాసం

నిజామాబాద్, ప్రజలు బీజేపీ పట్ల, మోదీపైనా విశ్వాసంతో తనను మరోమారు గెలిపించారని, అందుకు వారికి కృతజ్ఞతలని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ అన్నారు. మోదీ నాయకత్వంపై తెలంగాణ ప్రజలు సంపూర్ణ విశ్వాసంతో ఉన్నారని అన్నారు. అందుకే గతంలో 4 సీట్లు ఉన్న బిజెపిని 8కి చేర్చారని అన్నారు. నిజామాబాద్ పసుపు రైతుల సమస్య తీరిందని అన్నారు. తనను అక్కున చేర్చుకున్న రైతులకు అండగా ఉంటానని అన్నారు. అలాగే షుగర్ ఫ్యాక్టరీ తెరిపించేందుకు కృషి చేస్తానని అన్నారు. తను ఇచ్చిన మేరకు హామీల అమలుకు కృషి చేస్తానని బుధవారం నాడిక్కడ పార్టీ కార్యాలయంలో మీడియాతో అన్నారు. ఇది మోదీ కుటుంబ విజయమని ఎంపీ ధర్మపురి అర్వింద్ పేర్కొన్నారు. మోదీ కుటుంబ సభ్యులైన ఎమ్మెల్యేలు, జిల్లా, మండల నేతలు, మోర్చా నాయకులు, బూత్‌స్థాయి కార్యకర్తలు ఇలా ప్రతి ఒక్కరు కష్టపడి గెలిపించారన్నారు. రైతులు, యువత, అన్నివర్గాలు ఓట్లేసి బలపరిచారని, ముఖ్యంగా మహిళలకు చేతులెత్తి దండం పెట్టడంతో పాటు పాదాభివందనం చేస్తున్నానని చెప్పారు. తనకంటే ఎక్కువగా నాయకులు, కార్యకర్తలు కష్టపడ్డారని పేర్కొన్నారు. ఇది బృంద విజయమన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లోనూ గెలిచామన్నారు. భారీ మెజారిటీలో పార్టీ ఎదుగుదలకు పునాది పడిందన్నారు. మూడోసారి నరేంద్ర మోదీ ప్రధానిగా ప్రమాణస్వీకారం చేయబోతున్నారని చెప్పారు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు ప్రతి కార్యకర్త సంబరాలు చేసుకోవాల్సిన తరుణమిదన్నారు. భాజపా తన సిట్టింగ్ సీటు నిజామాబాద్ లోక్‌సభ స్థానాన్ని నిలబెట్టుకొంది. ఆ పార్టీ అభ్యర్థి ధర్మపురి అర్వింద్ ఇక్కడి నుంచి వరుసగా రెండోసారి విజయం సాధించారు. ఆయన తన సమీప ప్రత్యర్థి, కాంగ్రెస్ అభ్యర్థి జీవన్‌రెడ్డిపై 1,09,241 ఓట్ల భారీ ఆధిక్యంతో గెలుపొందారు. అర్వింద్‌కు 5,92,318 ఓట్లు రాగా.. జీవన్‌రెడ్డికి 4,83,077 ఓట్లు పోలయ్యాయి. గత ఎన్నికల్లో భారాస అభ్యర్థి కవితపై 70 వేల పైచిలుకు ఓట్ల తేడాతో గెలుపొందిన అర్వింద్, ఈసారి మెజార్టీని మరో 40 వేలు పెంచుకున్నారు. గత లోక్‌సభ ఎన్నికల్లో మాదిరిగానే నాలుగు అసెంబ్లీ స్థానాల పరిధిలో పెద్ద సంఖ్యలో ఆధిక్యం సాధించారు. నిజామాబాద్ రూరల్, కోరుట్ల, బాల్కొండ, ఆర్మూర్ నియోజకవర్గాల్లో ప్రత్యర్థి పార్టీల అంచనాలు తారుమారు చేశారు. నిజామాబాద్ అర్బన్‌లో మాత్రం ఆయన అనుకున్న స్థాయిలో ఓట్లు రాలేదని పార్టీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

# 23 ఏళ్ల తర్వాత...

హైదరాబాద్,తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా 2001 ఏప్రిల్ 27 న ఆవిర్భవించిన బీఆర్ఎస్ పార్టీ పుట్టినప్పటి నుంచి ఎన్నడూ లేనివిధంగా 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఘోరమైన ఓటమిని చవిచూసింది. 2001 నుంచి 2014 వరకు ఆ పార్టీ ఎన్నో ఉత్థానపతనాలు చవిచూసింది. అయినా ప్రజల ఎన్నడూ ఈసారి ఎన్నికల్లో వలె తిరస్కరించలేదు. 2004లో కాంగ్రెస్ పార్టీతో కలిసి పోటీ చేసిన ఆపార్టీ 6.83 శాతం ఓట్లతో 5 ఎంపీ సీట్లను గెలుచుకున్న ది.కాంగ్రెస్ పార్టీ తెలంగాణపై నాన్చుడు ధోరణని అవలంబిస్తున్నదని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి బైటికి వచ్చింది. అప్పటి కాంగ్రెస్ సీనియర్ నేత ఎం. సత్యనారాయణ రావు విసిరిన సవాల్ స్వీకరించిన కేసీఆర్ ఎంపీ పదవి కూడా రాజీనామా చేసి 2 లక్షకు పైగా మెజారిటీతో గెలుపొందారు. మళ్లీ 2008లో మరోసారి రాజీనామా అస్త్రాన్ని సంధించిన కేసీఆర్ ఆ పార్టీ తరఫున ఎన్నికైన 16 మంది ఎమ్మెల్యేలతో 4 గురు ఎంపీలతో రాజీనామా చేయించి ఉప ఎన్నికలకు వెళ్లారు. 16 అసెంబ్లీ సెగ్మెంట్లలో ఏడింటిని, నాలుగు లోక్‌సభ సెగ్మెంట్లలో రెండు స్థానాలను మాత్రమే బీఆర్ఎస్ నిలబెట్టుకుంది.

2009లో రెండు స్థానాలకే పరిమితం

2009లో మహాకూటమితో జతకట్టింది. తరచూ ఉప ఎన్నికలకు వెళ్లడం, మహాకూటమి అజెండాలో తెలంగాణ ప్రధాన అంశం కాకపోవడం వంటి కారణాలతో తొమ్మిది పార్లమెంటు స్థానాలు పోటీ చేసి రెండు పార్లమెంటు స్థానాలను మాత్రమే గెలుచుకున్నది. 2004 నుంచి 2009 వరకు కేసీఆర్ వ్యవహారశైలి కూడా లోక్‌సభ ఎన్నికల్లో ప్రభావం చూపింది. మహబూబ్‌నగర్ నుంచి కేసీఆర్, మెదక్ నుంచి విజయశాంతి గెలుపొందారు. కేసీఆర్ పాలమూరు ప్రాతినిధ్యం వహిస్తున్నప్పుడే తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది.

2014లో గణనీయంగా 11 సీట్లు గెలుచుకున్నబీఆర్ఎస్

రాష్ట్ర ఆవిర్భావం తర్వాత 2014లో అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికలకు ఒంటరిగా పోటీ చేసిన బీఆర్ఎస్ మెజారిటీ స్థానాలను దక్కించుకున్నది. 17 స్థానాలకు పోటీ చేసి 34.94 శాతం ఓట్లతో 11 సీట్లను తన ఖాతాలో వేసుకున్నది. ఆదిలాబాద్, పెద్దపల్లి, కరీంనగర్, నిజామాబాద్, జహీరాబాద్, మెదక్, చేవెళ్ల, మహబూబ్‌నగర్, భువనగిరి, వరంగల్, మహబూబాబాద్ నియోజకవర్గాల్లో గులాబీ జెండా ఎగురవేసింది. రెండు జాతీయపార్టీలను కాదని 2014లోనూ కేసీఆర్ నాయకత్వానికే ఓటర్లు జైకొట్టారు. కొత్త రాష్ట్రం కాబట్టి మన హక్కులు, ప్రయోజనాలను కాపాడుకోవాలన్నా బీఆర్ఎస్ ఎంపీలు పార్లమెంటులో ఉండాలన్న ఆయన ప్రచారాన్ని ప్రజలు విశ్వసించారు. 2019లోఅసెంబ్లీ ఎన్నికల్లో ముందస్తు ఎన్నికలకు వెళ్లిన బీఆర్ఎస్‌కు ఓటర్లు 88 స్థానాలు కట్టబెట్టారు. 2014 కంటే ఎక్కువ సీట్లు గెలుచుకుంటామని బీరాలు పలికిన బీఆర్ఎస్ అధినేతకు 2019 లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణ షాక్ ఇచ్చారు. 41.71 శాతం ఓట్లతో 9 స్థానాలకే పరిమితమైంది. వీటిలో స్వయంగా కేసీఆర్ కూతురు నిజామాబాద్‌లో, బీఆర్ఎస్ పుట్టినప్పుటి నుంచి కంచుకోటగా ఉన్న కరీంనగర్‌లో బీఆర్ఎస్ సీనియర్ నేత వినోద్‌కుమార్‌ను ఓడించారు. కేసీఆర్ ఒంటెద్దు పోకడ దీనికి కారణమనే విమర్శలున్నాయి. 2023 అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ నాటికి బీఆర్ఎస్ ప్రభావం మసకబారింది. జహీరాబాద్, చేవెళ్ల, సిట్టింగ్ ఎంపీలు బీజేపీలో చేరిపోయారు. వరంగల్ కడియం శ్రీహరి కూతురు డాక్టర్ కావ్యకు టికెట్ ఇచ్చినా నిరాకరించారు. బీఆర్ఎస్ నుంచి బరిలోకి దిగినా ఓటమి తప్పదని బీజేపీ లేదా కాంగ్రెస్ నుంచి పోటీ చేయడం నయమనుకున్నారు. అందుకే చాలామంది అభ్యర్థులు పోటీ చేయడానికి కూడా ముందుకు రాని పరిస్థితి నెలకొన్నది. అయితే ఎగ్జిట్‌పోల్స్ చెప్పినట్టు బీఆర్ఎస్‌కు ఒక్క సీటు రాదన్న అంచనాలే నిజమయ్యాయి. మొత్తం 17 స్థానాలలో ఖమ్మం, మహబూబాబాద్‌లో మినహా మిగిలిన 15 చోట్ల మూడో స్థానానికి పడిపోవడం గమనార్హం. 2019లో నిజామాబాద్, కరీంనగర్‌లు కోల్పోవడం, తాజాగా 2024 లో కేసీఆర్, హరీశ్ రావులు ప్రాతనిధ్యం వహిస్తున్న అసెంబ్లీ నియోజకవర్గాలున్న మెదక్ కూడా చేజారడం బీఆర్ఎస్ కోలుకోలేని దెబ్బే. కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్, లిక్కర్ స్కాంలో కేసీఆర్ కూతురు కవిత అరెస్టు కావడం వంటి ఆపార్టీని బాగా దెబ్బతీశాయి. బీఆర్ఎస్ గౌరవప్రదమైన ఓటమిని, ఒకటి రెండు సీట్లతో ఆ పార్టీని గట్టెక్కించడానికి కేసీఆర్ బస్సు యాత్ర చేపట్టినా ఓటర్లు మూడో స్థానానికే పరిమితం చేశారు. దీనికి కారణం కాంగ్రెస్ అడ్డుకోవడం కోసం లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీతో లోపాయికారీ ఒప్పందం చేసుకున్నారన్న కాంగ్రెస్ ఆరోపణలను ఓటర్లు విశ్వసించినట్టు కనిపిస్తున్నది. అలాగే కూతురును కాపాడుకోవడం కోసం బీఆర్ఎస్‌ను బలిపెట్టారన్న వాదన కూడా ఉన్నది. పార్టీ పెట్టినప్పుటి నుంచి 23 ఏళ్లలో లోక్‌సభలో ఒక్క ఎంపీ

# లోక్‌సభ ఎన్నికల ఫలితాల్లో ఈ ఆసక్తికర అంశాలు గమనించారా?



న్యూఢిల్లీ: లోక్‌సభ ఎన్నికల ఫలితాల ప్రకటనతో దేశంలో అతిపెద్ద ప్రజాస్వామిక తంతు ముగిసింది. అనేక ఆసక్తికర అంశాలు ఈ ఫలితాల్లో ఇమిడి ఉన్నాయి. ఇక ప్రభుత్వాన్ని ఎవరు ఏర్పాటు చేస్తారనే అంశంలో చర్చోపచర్చలు నడుస్తున్నాయి. బీజేపీకి జనం మెజార్టీ తగ్గించినా.. దాని భాగస్వామ్యపక్షాలతో కలుపుకొని మరోసారి ప్రభుత్వ ఏర్పాటుకు అవకాశం ఉన్నది. అంటే.. ఇన్నాళ్లూ నా మాటే శాసనం అన్న పద్ధతిలో సాగిన మోదీ పాలన.. ఇక మీ మాటే మా శాసనం అనే పద్ధతిలో భాగస్వామ్యపక్షాలను కలుపుకొని నడిపించుకోవాల్సి ఉంటుంది. 1989 తర్వాత మొదలై, పదేళ్ల క్రితం బ్రేక్ పడిన సంకీర్ణ యుగానికి మరోసారి తెర లేచింది. ఇదంతా ఒక ఎత్తయితే.. ఈ ఎన్నికల ఫలితాల్లో కొన్ని ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకున్నాయి.

తగ్గిన మోదీ చరిష్మా

మోదీ చరిష్మా కొంతకాలంగా తగ్గుతూ వస్తున్నదనే వాదనలు ఉన్నాయి. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన గల్లీ స్థాయి నేతలా మారి అక్కడ ఎన్నికల ప్రచారం నిర్వహించినా బీజేపీని మళ్లీ అధికారంలోకి తీసుకురాలేక పోయారు. అది గతం. ఈ లోక్‌సభ ఎన్నికల్లో ఆయన పోటీ చేసిన వారణాసి నియోజకవర్గంలో సాధించిన మెజార్టీని గమనిస్తే ఆయన చరిష్మా తగ్గిపోతున్నదనే విషయం చాలా స్పష్టంగా కనిపిస్తున్నది. వాస్తవానికి గత లోక్‌సభ ఎన్నికల్లో 4,79,505 మెజార్టీని మోదీ సాధించారు. ఇది 2014 ఎన్నికలతో మోదీకి లభించిన మెజార్టీ 3,71,784తో పోల్చితే ఎక్కువ. 2024 ఎన్నికల్లో మోదీ మెజార్టీ మరింత పెరుగుతుందని ఆయన భక్తులు చెబుతూ వచ్చారు. కానీ.. మోదీకి వారణాసిలో లభించిన మెజార్టీ 1,52,513. అంటే.. వారణాసిలో మోదీని గత ఎన్నికల్లో ఆమోదించినవారిలో దాదాపు 3.27 లక్షల మంది ఓటర్లు మోదీని తిరస్కరించారన్నమాట! మోదీ ఇక్కడ సాధించిన మెజార్టీ.. రాయ్‌బరేలీలో రాహుల్ గాంధీ సాధించిన మెజార్టీలో దాదాపు సగం. రాయ్‌బరేలీలో రాహుల్‌కు 3,90,030 ఓట్ల మెజార్టీ వచ్చింది. అంతేకాదు.. అమేథీలో కేంద్ర మంత్రి స్మృతి ఇరానీని ఓడించిన కిశోరాలాల్ శర్మ సాధించిన మెజార్టీకంటే కూడా తక్కువ. కిశోరీలాల్‌కు 1,67,196 మెజార్టీ లభించింది. తన నామినేషన్ దాఖలు సందర్భంగా తన జన్మకు దైవకారణం ఉందని చెప్పుకున్న మోదీ.. ఈ మెజార్టీ తగ్గుదలకు కారణం ఏమని చెబుతారు?

రాముడి గుడి

బీజేపీ రాజకీయం మొత్తం రాముడి గుడి చుట్టూనే దశాబ్దాలుగా తిరుగుతూ వచ్చింది. అయోధ్యలో రాముడి గుడి కడతామని చెప్పి ఓట్లు వేయించుకోవడం బీజేపీకి ప్రతి ఎన్నికల్లో పరిపాటిగా మారింది. మోదీ, అమిత్‌షా, యూపీ ముఖ్యమంత్ర ఆదిత్యనాథ్ సహా అనేక మంది నాయకులు రాముడి గుడి కట్టినందుకు ఓటేయాలని నేరుగానే విజ్ఞప్తి చేశారు. తాము మళ్లీ గెలిస్తే రాముడి దర్శనానికి ఉచితంగా తీసుకుపోతామని కూడా హామీ గుప్పించారు. అయితే.. రాముడి ఫ్యాక్టర్ బీజేపీకి అయోధ్య ఉన్న ఫైజాబాద్‌లోనే వర్కవుట్ కాలేదు. ఇక్కడ సమాజ్‌వాది పార్టీ జనరల్ క్యాటగిరీ సీటులో దళితుడైన అవధేశ్ ప్రసాద్‌ను నిలబెట్టింది. అయోధ్యలో గుడికట్టాక అయోధ్య ఉన్న నియోజకవర్గం బీజేపీకి కాకుండా మరెవరికి వెళుతుందనే భావనను ఫైజాబాద్ ప్రజలు పటాపంచలు చేశారు. దళితుడైన అవధేశ్ ప్రసాద్‌ను గెలిపించి.. బీజేపీ అభ్యర్థి లల్లు సింగ్‌ను ఇంటికి పంపారు. రాముడి పేరుతో ఓట్లు దండుకోవాలన్న బీజేపీ ప్రయత్నాన్ని అయోధ్య ఉన్న నియోజకవర్గం ప్రజలే తిరస్కరించడం కీలకం అంశం.

హిందీ బెల్ట్‌లో కరుగుతున్న బీజేపీ ప్రభావం

హిందీ రాష్ట్రాల్లో బీజేపీకి బలం ఉందనే భావనలు కూడా క్రమంగా కరిగిపోక తప్పదు. దీనికి ఉత్తరప్రదేశ్, బీహార్, రాజస్థాన్ నిదర్శనంగా నిలుస్తున్నాయి. వీటిలో యూపీ, బీహార్‌లో ఆ పార్టీ సాధించిన సీట్లను పక్కనపెడితే.. 8 % చొప్పున ఓట్లు కోల్పోయాయి. యూపీలో 80 సీట్లకు గాను బీఏపీ 33 సీట్లు గెలిచింది. బీహార్‌లో 40 సీట్లకుగాను ఎన్డీయే 29 సీట్లు గెలిచింది. రాజస్థాన్‌లో బీజేపీ ఓటు షేరు గతంతో పోల్చితే 12 శాతం పడిపోయింది.

ధుబ్రి చైతన్యం

అసోంలోని ధుబ్రి నియోజకవర్గం అత్యంత చైతన్యాన్ని ప్రదర్శించింది. ముస్లింలు అత్యధికంగా ఉండే నియోజకవర్గం ఇది. ఇక్కడ ఏఐయూడీఎఫ్ తరఫున బద్రుద్దీన్ అజ్మల్ పోటీ చేశారు. సాధారణంగా ముస్లిం ఓటు ప్రధాన రాజకీయ పార్టీల్లో ఉన్నా.. ముస్లిం పార్టీలకు వెళుతుందనే భావన ఉన్నది. కానీ.. ధుబ్రిలో కథ మరో విధంగా ఉన్నది. అజ్మల్ ఇక్కడ కాంగ్రెస్ ప్రత్యర్థి చేతిలో 10,12,476 లక్షల ఓట్ల తేడాతో ఓడిపోయారు. తమిళనాడులో కరడుగట్టిన హిందూత్వవాదిగా పేరుపడిన అన్నామలై విజయం కోసం మోదీ ఎంత శ్రమించినా.. ఓబీసీ నేత అయి ఉండి కూడా గెలవలేక పోయారు. కేవలం 11శాతం ఓట్లు మాత్రమే బీజేపీకి లభించాయి.

నోటాకు కూడా ఓటేయనీయలేదు!

ఈ ఎన్నికల్లో సుమారు 16.55 లక్షల మంది తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు దూరమయ్యారు. వారే గుజరాత్‌లోని సూరత్ ఓటర్లు. అనేక నాటకీయ పరిణామాల అనంతరం ఇక్కడ బీజేపీ అభ్యర్థి ముకేశ్ దలాల్ ఒక్కరే బరిలో నిలిచారు. పోలింగ్‌కు ముందే బరిలో కాంగ్రెస్ అభ్యర్థి సహా అందరూ నామినేషన్లను ఉపసంహరించుకోవడంతో ఆయన ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ప్రకటించారు. అనేక నియోజకవర్గాల్లో అభ్యర్థులను, ఇండిపెండెంట్లను బరి నుంచి తప్పించారన్న వార్తలు వచ్చాయి. ఇండోర్‌లో తనను బరి నుంచి తప్పించేందుకు బీజేపీ నేతలు చేసిన ప్రయత్నాన్ని అప్పట్లోనే సోషలిస్టు యూనిట్ సెంటర్ ఆఫ్ ఇండియా (ఎస్‌యూసీఐ) అభ్యర్థి అజిత్‌సింగ్ చెప్పారు. ఎన్ని ఒత్తిళ్లు ఎదురైనా ఆయన మాత్రం నామినేషన్ ఉపసహరించుకునేందుకు నిరాకరించారు. ఈ ఎన్నికల్లో ఆయన సంకల్పానికి 7,179 ఓట్లు మాత్రమే వచ్చాయి. కానీ.. దేశంలోనే రికార్డు స్థాయిలో 2,18,674 ఓట్లు నోటాకు పోలయ్యాయి. ప్రజాస్వామ్యంలో అనైతిక చర్యలను సహించేది లేదని ఓటరు ఇలా తీర్పు చెప్పాడు.

సబ్ కా విశ్వాస్ ఎక్కడ?

ముస్లిలు అధికంగా ఉండే కశ్మీర్‌లో బీజేపీ ఈసారి అభ్యర్థులను నిలిపే సాహసం కూడా చేయలేదు. బౌద్ధులు అధికంగా ఉండే లద్దాఖ్‌లో అభ్యర్థిని నిలిపినా.. ఆయన మూడో స్థానంలో నిలిచారు. కుకీ, జో తెగల మధ్య తీవ్ర హింసకు ప్రభావితమైన మిజోరంలో బీజేపీ అభ్యర్థి నాలుగో స్థానం దక్కించుకున్నారు. క్రైస్తవులు అధికంగా నివసించే నాగాలాండ్‌లో బీజేపీకి అభ్యర్థే లేడు. సిక్కుల రాష్ట్రమైన పంజాబ్‌లో మూడు సీట్లలో మాత్రం రెండో స్థానాన్ని పొందగలిగింది. ముస్లింలు అధికంగా ఉండే మరో నియోజకవర్గం లక్షద్వీప్. ఎన్నికల ప్రచారం సందర్భంగా మోదీ లక్షద్వీప్‌కు వెళ్లి సముద్ర తీరం వద్ద ఫొటోలు దిగి.. మాల్దీవులపై వ్యతిరేకతను రెచ్చగొట్టారు. కానీ.. లక్షద్వీప్‌లో బీజేపీకి అభ్యర్థే లేడు.

మంగళసూత్రాలు గుంజుకుపోతారని మోదీ చెప్పిన చోట!

చార్ సౌ పార్, రాముడు వంటి అంశాలు తొలి మూడు దశల్లో పనిచేయలేదని అర్థమైన తర్వాత మోదీ తన విద్వేష ప్రసంగాల డోస్ పెంచిన బహిరంగ సభలు జరిగింది రాజస్థాన్‌లోని బన్స్వారా, గుజరాత్‌లోని బనస్కాంత నియోజకవర్గాల్లోనే. ఒక విధంగా ఈ ఎన్నికల ప్రచారంలో మోదీ తొలి విద్వేషపూరిత ఉపన్యాసాలు మొదలు పెట్టింది ఇక్కడే. ఏప్రిల్ 21న బన్స్వారాలో నిర్వహించిన సభలో మాట్లాడిన మోదీ.. 'వాళ్లు (కాంగ్రెస్) అధికారంలో ఉన్నప్పుడు దేశ వనరులపై తొలి హక్కు ముస్లింలకే ఉన్నదని చెప్పారు. దీనర్థం ఏమిటంటే.. ఈ ఆస్తులను తీసుకుని, (ముస్లింలనుద్దేశించి) అధిక సంతానం ఉన్నవారు, చొరబాటుదారులకు ఇచ్చేస్తారు. మీరు కష్టపడి సంపాదించుకున్న ఆస్తులను చొరబాటుదారులకు ఇవ్వడాన్ని మీరు ఒప్పుకొంటారా? కాంగ్రెస్ తన మ్యానిఫెస్టోలో చెబుతున్నది ఇదే. మన తల్లులు, బిడ్డల బంగారాన్ని కొలిచి, వాటిని తీసుకుని, పంచిపెడతారు. ముస్లింలకు ఆస్తులపై తొలి హక్కు ఉన్నదని మన్మోహన్ సింగ్ ప్రభుత్వం చెప్పింది. వారికి ఇచ్చేస్తారు. ఈ అర్బన్ నక్సలైట్లు మన తల్లులు, చెల్లెళ్ల మంగళసూత్రాలను కూడా విడిచిపెట్టరు. అంతకు కూడా వారు తెగిస్తారు' అని ముస్లింలపై ద్వేషం నూరిపోసేందుకు ప్రయత్నించారు. కానీ.. ఇక్కడ ఇండియా కూటమి భాగస్వామ్య పక్షం భారత్ ఆదివాసీ పార్టీ అభ్యర్థిని బన్స్వారా ప్రజలు 2,47,504 ఓట్ల తేడాతో చిత్తు చిత్తుగా ఓడించారు. విద్వేషపూరిత ప్రసంగాలకు తాము లొంగేది లేదని విస్పష్టంగా తేల్చి చెప్పారు.

గుజరాత్‌లోని బనస్కాంతలో కూడా మోదీ విద్వేషం నింపేందుక ప్రయత్నించారు. మే 1వ తేదీన ఇక్కడ నిర్వహించిన సభలో మాట్లాడిన మోదీ.. 'మీకు రెండు ఆవులు ఉంటే.. ఇండియా కూటమి ఒకటి గుంజుకుని, తమ ఓటు బ్యాంకుకు ఇచ్చేస్తుంది' అని హెచ్చరించారు. కానీ.. బనస్కాంత ప్రజలు వివేకంతో ఓటు వేశారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన బేనిబెన్ నాగాజీ ఠాకూర్‌ను 30,406 ఓట్ల మెజార్టీతో గెలిపించారు. ఈ సీటుకు ఒక ప్రాముఖ్యం కూడా ఉన్నది. దశాబ్ద కాలం తర్వాత గుజరాత్‌లో బీజేపీయేతర పార్టీ ఒక సీటు గెలవడం ఇదే తొలిసారి.

మోదీకి అతిపెద్ద ఎన్నికల దెబ్బ

నరేంద్రమోదీ 23 ఏళ్లుగా ఎన్నికల రాజకీయాల్లో ఉన్నారు. కానీ.. మోదీకి మెజార్టీ దక్కకపోవడం ఇదే మొదటిసారి. 2002లో గుజరాత్‌లో మొదలు.. 2014లో జాతీయస్థాయి నేత వరకూ విద్వేషపూరిత రాజకీయాలకు బ్రాండ్‌గా మారారు. 48 పేజీల బీజేపీ మ్యానిఫెస్టోలో 67 సార్లు మోదీ పేరు ప్రస్తావన చేసుకుని, ఈ ఎన్నిక తన పాలనకు రెఫరెండమని చెప్పుకొన్నా.. గతంకంటే బీజేపీ సీట్లు తగ్గిపోయాయి.

# జైలు నుంచి గెలుపొందిన ఆ ఇద్దరు..
# లోక్‌సభలో ఎంపీలుగా ప్రమాణం చేయొచ్చా..?



న్యూఢిల్లీ : 2024 సార్వత్రిక ఎన్నిక ఫలితాల ఫలితాలు వెలువడ్డాయి. ఇక 18వ లోక్‌సభ కొలువుదీరడం ఒక్కటే మిగిలిపోయింది. అయితే ఈ ఎన్నికల్లో ఓ ఇద్దరు అభ్యర్థులు జైల్లో ఉంటే గెలుపొందారు. ఆ ఇద్దరు కూడా స్వతంత్ర అభ్యర్థులే. ఒకరు బారాముల్లా నియోజకవర్గం నుంచి, మరొకరు పంజాబ్‌లోని ఖదూర్ సాహిబ్ స్థానం నుంచి విజయం సాధించారు. అయితే ఈ ఇద్దరు అభ్యర్థులు ప్రస్తుతం జైల్లో శిక్ష అనుభవిస్తున్నారు. మరి వీరు లోక్‌సభకు వచ్చి ప్రమాణం చేయొచ్చా..? లేదా..? అనే సందేహం ప్రతి ఒక్క'రిలో ఉంది. ఈ ఇద్దరి విషయంలో నిబంధనలు ఏం చెబుతున్నాయో చూద్దాం.బారాముల్లా, ఖదూర్ సాహి నుంచి గెలుపొందిన అబ్దుల్ రషీద్, అమృత్ పాల్ ఎన్నికల్లో గెలిచిన వ్యక్తి చట్ట సభ్యుడిగా ప్రమాణం చేయడం అనేది రాజ్యాంగపరమైన హక్కు. ప్రస్తుతం వీరిద్దరూ జైల్లో ఉన్నందున ప్రమాణస్వీకారం కోసం పార్లమెంట్‌కు తీసుకెళ్లేందుకు అధికారుల నుంచి అనుమతి పొందాల్సి ఉంటుంది. ప్రమాణస్వీకారం పూర్తైన తర్వాత తిరిగి జైలుకు తరలించొచ్చు అని ఆచారి పేర్కొన్నారు.మరో ముఖ్యమైన విషయం ఏంటంటే.. జైల్లో శిక్ష అనుభవిస్తున్న వ్యక్తులు సభా కార్యకలాపాలకు హాజరయ్యేందుకు చట్టం అనుమతించదు. కాబట్టి ఎంపీగా ప్రమాణం చేసిన తర్వాత వారు సభకు హాజరు కాలేకపోవడంపై స్పీకర్‌కు లేఖ రాయాల్సి ఉంటుంది. వారి అభ్యర్థనలను స్పీకర్ సభ్యుల గైర్హాజరీపై ఏర్పాటైన హౌస్ కమిటీకి నివేదిస్తారు. ఈ అభ్యర్థులను అంగీకరించాలా..? వద్దా..? అన్నదానిపై కమిటి సిఫార్సులు చేసింది. వాటిపై సభలో ఓటింగ్ నిర్వహించి నిర్ణయం తీసుకునే అవకాశం ఉంటుందన్న ఆచారి తెలిపారు.

దోషులుగా తేలితే.. సభ్యత్వాన్ని కోల్పోతారు..

అమృత్ పాల్ జాతీయ భద్రతా చట్టం కింద 2023లో అరెస్టు అయ్యారు. ప్రస్తుతం అసోంలోని దిబ్రూగఢ్ జైల్లో ఉన్నారు. ఇంజినీర్ అబ్దుల్ రషీద్ ఉగ్ర కార్యకలాపాలకు నిధులు సమకూర్చారన్న అభియోగాలపై 2019లో అరెస్టు అయ్యారు. ఈయ'న తీహార్ జైల్లో ఉన్నారు. వీరిద్దరు కూడా 2 లక్షల పైచిలుకు ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. అయితే ఈ కేసుల్లో వారు దోషులుగా తేలి రెండేండ్లు లేదా అంత కంటే ఎక్కువ జైలు శిక్షను ఎదుర్కొంటే.. ప్రజాప్రాతినిధ్యం చట్టం ప్రకారం రాజ్యాంగ పదవుల్లో ఉండడానికి అనర్హులవుతారు. అప్పుడు లోక్‌సభ సభ్యత్వాన్ని కోల్పోతారు. జైలు శిక్షతో పాటు మరో ఆరేండ్లు ఎన్నికలో పోటీ కోసం కూడా వీలుండదు. ప్రజాప్రతినిధులు దోషులుగా తేలిన వెంటనే

# అహంకారంపై అంకుశం

అమరావతి, ప్రజలు కేవలం డబ్బుల పందేరాన్ని కాకుండా అభివృద్ధిని కూడా కోరుకుంటారని, అలాగే అరాచకాలను సహించరని ఎపి ప్రజలు స్పష్టం చేశారు. జగన్ ఇంత ఘోరంగా ఓడిపోవడానికి ఈ రెండూ కారణమని రాజకీయ వేత్తలు విశ్లేషిస్తున్నారు. ÷-రశాంత్ కిశోర్ ముందే ఈ విషయం చెప్పారు. కేవలం డబ్బులు పందేరం చేసి, అభివృద్ధిని పక్కన పెట్టరాదన్నారు. అలాగే నిరంకుశ, అక్రమాలను కూడా సమించరని అర్థం అయిపోయింది. ప్రజలు దేనినైనా సహిస్తారు కానీ.. అహంకారాన్ని ఉపేక్షించబోరనడానికి తెలంగాణ, ఏపీ ఎన్నికల ఫలితాలు నిదర్శనంగా నిలుస్తున్నాయి. తమకు తిరుగులేదు అన్ని స్థానాల్లో విజయం మాదే.. అభ్యర్థికంటే తనను చూసే ఓటేస్తారని తెలంగాణలో గత ఏడాది జరిగిన శాసనసభ ఎన్నికల్లో కేసీఆర్ భావించారు. కానీ ప్రజలు మాత్రం అభివృద్ధి, సంక్షేమం పక్కనపెడితే అహంకారాన్ని సహించబోమని తీర్పునిచ్చారు. ప్రతిపక్షాలను పట్టించుకోకుండా.. ప్రజలను చిన్నచూపు చేసే నాయకులు మాకొద్దని తిరస్కరించారు. వ్యవస్థలను తప్పుదోవపట్టించి.. రాజకీయ ప్రయోజనాలకోసం వాడుకుంటే సహించేది లేదంటూ కేసీఆర్‌ను గద్దె దించారు. ప్రస్తుతం ఏపీ ఎన్నికల ఫలితాల్లోనూ అదే పరిస్థితి కనిపించింది. జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రఅభివృద్ధిని పక్కనపెట్టి.. రాజకీయ కక్ష తీర్చుకోవడానికి వ్యవస్థలను ఉపయోగించుకున్నారనేది బహిరంగ రహస్యం. తప్పుడు కేసులతో ప్రతిపక్ష నాయకులను జైల్లో పెట్టి వేధింపులకు గురిచేయడం ప్రజలకు నచ్చలేదు. ప్రజాపాలన అందిచమని అధికారం ఇస్తే ప్రజలను, రాష్ట్ర అభివృద్ధి గాలికొదిలేసి రాజకీయ స్వార్థ ప్రయోజనాల కోసం పనిచేయడాన్ని ప్రజలు తిరస్కరించారనేది ఎన్నికల ఫలితం స్పష్టం చేస్తోంది. ఈ క్రమంలో తాము కోరుకుంటున్న విధంగా ఏపీ ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారు. ఐదేళ్ల వైసీపీ పాలనపై ఓటర్లు ఎంత వ్యతిరేకంగా ఉన్నారో ఫలితాలు స్పష్టం చేశాయి. సంక్షేమ పథకాల పేరుతో వేల కోట్ల రూపాయిలు నేరుగా ప్రజల ఖాతాల్లో వేసినా ఓట్లు పడకపోవడం వైసీపీ అధినేత జగన్‌ను ఆశ్చర్యం కలిగించింది. ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా లబ్దపొందిన లబ్దిదారులు ఓట్లు వేస్తారని భావించిన జగన్ ఆశలు నెరవేరలేదు. ఐదేళ్లలో దేశంలో ఏ రాష్ట్రం అమలు చేయని సంక్షేమ పథకాలు అమలు చేశామని జగన్ చెప్పుకున్న గొప్పలను ప్రజలు విశ్వసించ లేదు. రాష్ట్ర అభివృద్ధిని గాలికొదిలేసి.. సంక్షేమ పథకాల కోసం లక్షల కోట్లు అప్పులు చేయడం ప్రజలకు నచ్చలేదు. రాజధాని విషయంలో జగన్ నిర్ణయాన్ని ప్రజలు తప్పుపట్టారనేది ఎన్నికల ఫలితాలు తెలియ జేస్తున్నాయి. అలాగే రాజధాని ఉద్యమంలో ముందుకు నడిచిన రైతులను కనీసం పరామర్శించక పోగా వారినందరినీ పెయిడ్ ఆర్టిస్టులుగా చిత్రీకరిచి, కేసులతో జైలుకు పంపిన తీరు కూడా చూసాం. సంక్షేమ పథకాలు అమలు చేసినా.. పేద, మధ్య తరగతి ప్రజల బ్యాంకు ఖాతాల్లో నేరుగా డబ్బులు జమచేసినా ఓట్లు ఎందుకు పడలేదనే ప్రశ్నలతో ఇప్పుడు వైసీపీ నాయకులు తలలు పట్టుకుంటున్నారు. వైసీపీ ఇంతటి ఘోర పరజాయానికి కారణం ఏమిటో ప్రజలకు మాత్రం అర్థం అయ్యింది. కనీసం ప్రతిపక్ష హోదా కూడా వైసీపీకి దక్కలేదంటే ప్రజలు జగన్ తీరుపై ఎంత ఆగ్రహంగా ఉన్నారో అర్థమవుతోంది. వైసీపీ ఓటమికి జగన్ పాలనాతీరు, జగన్ అహంకార పూరిత ప్రవర్తన అనే చర్చ రాష్ట్రవ్యాప్తంగా సాగుతోంది. ముఖ్యంగా ఐదేళ్ల పాలనలో ఏ మేరకు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేశారనేది ఒక ఎత్తయితే.. ప్రభుత్వ ప్రవర్తన ఏ విధంగా ఉందనేది మరో ఎత్తు. వైసీసీ అధినేత జగన్‌తో పాటు ఆయన మంత్రివర్గంలోని సహచరుల ప్రవర్తన ప్రజలకు నచ్చకపోవడంతోనే ఈ విధమైన తీర్పు ఇచ్చారనే ప్రచారం జరుగుతోంది. నాయకుడు అహంకారంతో విర్రవీగితే ఏమౌతుందో ప్రజలు రుచి చూపించారు. ఐదేళ్లు సీఎంగా జగన్మోహన్ రెడ్డి విపరీతమైన అహంకార ధోరణిని ప్రదర్శించడమే ప్రస్తుతం ఆయన ఓటమికి ముఖ్య కారణంగా తెలుస్తోంది. వైసీపీ నాయకుల ప్రవర్తనే వారిని ఓడించిందనే చర్చ జరుగుతోంది. వైసీపీలో గ్రామ స్థాయి నాయకుడు మొదలు రాష్ట్రస్థాయి నాయకుల వరకు ప్రతి ఒక్కరూ తమ ప్రభుత్వం చేసిన అభివృద్ధి గురించి చెప్పడం మానేసి... ప్రతిపక్ష పార్టీలైన టీడీపీ, జనసేన నేతలను టా÷-గ్గ÷ట్ చేసి ఇబ్బంది పెట్టడాన్ని రాష్ట్రప్రజలు అంగీకరించలేదనేది ఈ ఫలితాలకు తర్కాణం. తాను పదుల సంఖ్యలో నొక్కిన బటన్లు ఓట్లు తెచ్చిపెట్టలేదని ఫలితాల తర్వాత జగన్ బాధపడటం కన్నా.. అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతీకార చర్యలకు పోకుండా అభివృద్ధిపై దృష్టిపెడితే ఇలాంటి ఘోర పరాజయం చవిచూడాల్సి వచ్చేది కాదనే చర్చ రాష్ట్రంలో నడుస్తోంది. ఏది ఏమైనప్పటికీ అహంకారంతో వ్యవహరించే నాయకులకు ఏపీ ఎన్నికల ఫలితాలు ఓ గుణపాఠంగా రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# రికార్డులు నమోదు చేసిన లోక్‌సభ ఎన్నికలు

హైదరాబాద్,2024 సార్వత్రిక ఎన్నికలు దేశ లోక్‌సభ ఎన్నికల చరిత్రలో మెజార్టీ విజయాల నమోదులో కొత్త రికార్డు సృష్టించాయి. ఈ ఎన్నికల్లో మధ్యప్రదేశ్‌కు చెందిన ఇండోర్ లోక్‌సభ స్థానంలో బీజేపీ అభ్యర్థి శంకర్ లల్వాణీ 11 లక్షల 75వేల 092 ఓట్ల రికార్డు మెజార్టీతో విజయం సాధించారు. లాల్వాణీ తర్వాత రెండో స్థానంలో నోటాకు 2లక్షల 18వేల 674ఓట్లు పోలవ్వడం గమనార్హం. ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థి తన నామినేషన్ ఉపసంహరించుకున్నారు. ఇదే లోక్‌సభ ఎన్నికల్లో మరో ఆరుగురు అభ్యర్థులు 5నుంచి 7లక్షలకు పైగా ఓట్ల మెజార్టీతో గెలిచినట్లుగా సమాచారం. అందులో నల్లగొండ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి కూడా ఉన్నారు. ఆయన 5లక్షల 59,906ఓట్లతో గెలుపొందారు.కాగా 1952నుంచి మొదలుకుని దేశ లోక్‌సభ ఎన్నికల చరిత్రలో లల్వాణీ సాధించినదే అత్యధిక మెజార్టీ కావడం గమనార్హం. అంతకుముందు వరకు అత్యధిక మెజార్టీ రికార్డు మహారాష్ట్రకు చెందిన ప్రీతమ్ ముండే పేరిట ఉంది. తన తండ్రి దివంగత కేంద్ర మంత్రి గోపీనాథ్ ముండే రోడ్డు ప్రమాదంలో మరణించడంతో మహారాష్ట్రలోని బీడ్ లోక్‌సభ స్థానానికి 2014లో జరిగిన ఉప ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన ఆయన కూతురు ప్రీతం ముండే ఈ ఎన్నికల్లో 6,96,321 ఓట్ల ఆధిక్యతతో గెలిచి లోక్‌సభ ఎన్నికల్లో సరికొత్త రికార్డును నమోదు చేసింది. ఆమె సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శంకర్ రావు పాటిల్ 2,24,678 ఓట్లు మాత్రమే పొందారు. 2004లోక్‌సభ ఎన్నికల్లో పశ్చిమ బెంగాల్ అరమ్‌బాగ్ లోక్ సభ సీటు నుంచి సీపీఐ(ఎం) పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన అనిల్ బసు 5లక్షల 92,502 ఓట్ల మెజార్టీతో గెలిచారు. రాజీవ్‌గాంధీ హత్యానంతరం కాంగ్రెస్ మైనార్టీ ప్రభుత్వానికి ప్రధానిగా ఎంపికైన పీవీ నరసింహరావు లోక్‌సభకు ఎన్నిక కావాల్సివున్న నేపథ్యంలో 1991లో నంద్యాల లోక్‌సభ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో పోటీ చేసి 5లక్షల 80వేల 297ఓట్లతో సమీప బీజేపీ ప్రత్యర్థి బంగారు లక్ష్మణ్‌పై గెలుపొందారు. పీవీ కోసం నంద్యాల ఎంపీ గంగుల ప్రతాపరెడ్డి గెలిచిన కొన్ని రోజులకే తన పదవిని త్యాగం చేశారు. 2014 ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిగా వడదోరా నుంచి పోటీ చేసిన నరేంద్రమోదీ 5లక్షల 70వేల 128ఓట్లతో గెలుపొందారు. అనంతరం తొలిసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు.

తెలంగాణలో అతి పెద్ద మెజార్టీ రఘువీర్‌రెడ్డిదే

నల్లగొండ లోక్‌సభ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి 2024లోక్‌సభ ఎన్నికల్లో 5లక్షల 59వేల 906 ఓట్లతో విజయం సాధించడం ద్వారా ఈ ఎన్నికల్లో ఐదు లక్షలకు పైగా మెజార్టీ సాధించిన ఆరుగురు అభ్యర్థుల్లో ఒకరుగా నిలిచారు. కుందూరుకు 7లక్షల 84వేల 337 ఓట్లు రాగా, బీజేపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డికి 2లక్షల 24వేల 431ఓట్లు వచ్చాయి. తెలుగు

# రిజర్వేషన్ల రద్దు ప్రచారంతో దెబ్బతీసిన కాంగ్రెస్



న్యూఢిల్లీ, సార్వత్రిక ఎన్నికల్లో ఇండియా కూటమి ఎన్డికు గట్టి పోటీని ఇచ్చింది. కాంగ్రెస్ ముక్త భారత్ లక్ష్యంలో మోడీ ద్వయం అన్నీ మరచి రాజకీయాలు చేశారు. ఎదుటి పార్టీలను ఆర్థికంగా దెబ్బతీయడం, వారిని కేసుల్లో ఇరికించి లోపల పెట్టడం వంటటి దుశ్చర్యలను ఇకనైనా మానుకోవాలి. పార్టీలను చీల్చడం, ప్రభుత్వాలను కూల్చడం జరగకుండా చూసుకోవాలి. సంకీర్ణ పార్టీలు కూడా బాధ్యతగా నడుచుకోవాలి. ఎన్నికల్లో ఓటమికి గల అంశాలను బిజెపి విశ్లేషించుకుని ముందుకు సాగితే మంచిది. ప్రధానంగా యూపీ, మహారాష్ట్ర, బంగాల్‌లో బీజేపీకి గట్టిపోటీ ఇచ్చింది. ఈ మూడు రాష్ట్రాలతోపాటు మరికొన్ని ప్రాంతాల్లోనూ బీజేపీపై అనేక అంశాలు ప్రభావం చూపినప్పటికీ.. ప్రధానంగా రిజర్వేషన్ల అంశం వెంటాడింది. దేశంలో ఆదివాసీలు, దళితుల జనాభా ఎక్కువ కాగా.. గత రెండు ఎన్నికల్లోనూ ఆ రెండు సామాజిక వర్గాలు బీజేపీకి మద్దతు ఇచ్చాయి. కానీ.. ఈ దఫా ఎన్నికలకు ముందు కొంతమంది బీజేపీ నేతలు రిజర్వేషన్లపై చేసిన కామెంట్స్ విపక్షాలకు ప్రాణం పోశాయి. రాజ్యాంగాన్ని మార్చివేస్తామన్న బీజేపీ నేతల మాటలను ప్రధాన అస్త్రంగా మార్చుకున్నాయి. రిజర్వేషన్లను రద్దు అంశాలన్ని ఇండి కూటమి మారుమూల ప్రాంతాల్లోకి బలంగా తీసుకెళ్లింది. దాంతో.. తమ రిజర్వేషన్లపై బీజేపీ ప్రభావం చూపిస్తుందన్న ఆందోళనతో ఆ పార్టీకి వ్యతిరేకంగా ఓట్లు వేసినట్లు తెలుస్తోంది. అయితే.. కాంగ్రెస్ విమర్శలను ప్రధాని మోదీతోపాటు అగ్రనేతలు తిప్పికొట్టినా పార్టీ యంత్రాంగం ఆయా వర్గాల్లోకి తీసుకెళ్లడంలో విఫలమైంది. పార్టీ వ్యవస్థ సక్రమంగా పనిచేయకపోవడం, భారత రాజ్య వ్యవస్థ అప్రజాస్వామిక స్వభావం, లోపభూయిష్టమైన ఆర్థికాభివృద్ధి నమూనా, మన అస్తిత్వ ప్రాకృతిక ప్రాతిపదికల విధ్వంసం... ఈ సమస్యల మూలాలు మన రిపబ్లిక్ నిర్మాణ వ్యవస్థల్లో ఉన్నాయి. వాటికి ప్రధాన బాధ్యత దశాబ్దాల పాటు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీదే. అయితే 2014లో నరేంద్ర మోదీ ప్రధానమంత్రి అయిన తరువాత అవి మరింతగా విషమించాయి. పర్యవసానంగా దేశ పురోగతి బాగా కుంటుపడింది. గవర్నర్ వ్యవస్త వివాదాస్పదంగా మారింది. ఇందిరాగాంధీ హయాంలో అధికరణ 356ను తరచుగా ఉపయోగించడం జరిగిందని కూడా బీజేపీ శ్రేణులు ఫిర్యాదు చేస్తుంటాయి. అయితే బీజేపీయేతర పార్టీల ప్రభుత్వాలు అధికారంలో ఉన్న రాష్ట్రాల పట్ల కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం శత్రుత్వ భావంతో వ్యవహరించడం జరిగింది. ఇప్పుడది మానుకోవాలి. బీజేపీ పాలనలో లేని రాష్ట్రాల న్యాయబద్ధ హక్కులను ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా పూర్తిగా ఉపేక్షిస్తున్నారు. గవర్నర్లుగా నియమితులయిన పెద్ద మనుషులు ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాలను చికాకు పెట్టేలా చీటికీ మాటికీ అనేక అవరోధాలు కల్పిస్తున్నారు. ఇదిలావుంటే.. ముస్లిం రిజర్వేషన్ల రద్దు నినాదంతోనూ బీజేపీ భారీ మూల్యం చెల్లించుకున్నట్లే తెలుస్తోంది. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ప్రధాని మోదీ, అమిత్ షా సహా పలువురు బీజేపీ అగ్ర నేతలంతా తాము మళ్లీ అధికారంలోకి వచ్చాక.. ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేస్తామంటూ పెద్దయెత్తున ప్రచారం చేశారు. ఎక్కడికి వెళ్లినా.. ఏ సభలో మాట్లాడిన.. బీజేపీ అగ్ర నేతలంతా ముస్లిం రిజర్వేషన్ల రద్దు చేస్తామని ఘంటాపథంగా చెప్పడంతో ఆయా వర్గాల్లో భయాందోళన నెలకొంది. దాంతో.. ముస్లిం వర్గాలన్నీ బీజేపీకి వ్యతిరేకంగా ఓటింగ్ చేసినట్లు సర్వేలు స్పష్టం చేస్తున్నాయి. దానికి.. యూపీ, మహారాష్ట్ర, బంగాల్‌లో సీట్లు తగ్గడమే నిదర్శనమని అంచనా వేస్తున్నారు. ముస్లిం రిజర్వేషన్ల రద్దు నినాదంతో బీజేపీకి మేలుకంటే కీడే ఎక్కువ జరిగిందని చెప్పుకొస్తున్నారు. రిజర్వేషన్లకు ఎక్కడ నష్టం వాటిల్లుతుందోనని భావించిన ఆయా వర్గాలు.. బీజేపీకి వ్యతిరేకంగా ఓట్లు వేయడం.. కాంగ్రెస్‌కు ప్లస్ పాయింట్‌గా మారింది. ఇంకా చెప్పాలంటే.. యూపీలో కాస్త ముస్లిం ఓటర్లు ఎక్కువ. గత ఎన్నికల్లో యూపీలోని మెజార్టీ ముస్లింలు బీజేపీని ఆదరించారు. గంపగుత్తగా కమలం పార్టీ ఖాతాలో ఓట్లు వేశారు ముస్లింలు. కానీ.. ఈ ఎన్నికల్లో ఎప్పుడైతే.. ముస్లిం రిజర్వేషన్ల రద్దు నినాదాన్ని బీజేపీ భుజానకెత్తుకుందో అప్పటినుంచి ఆయా వర్గాల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చింది. ఈ క్రమంలో.. గతంలో బీజేపీకి ఓట్లు వేసిన ముస్లిం వర్గాలు.. ఈ సారి కాంగ్రెస్ ఆధ్వర్యంలోని.. ఇండి కూటమి వైపునకు మళ్లారు. దాంతో.. టా÷–గ్గ÷ట్ 400 సీట్లు అని ప్రచారం చేసిన బీజేపీ.. కనీసం 300 మార్క్‌ను కూడా దాటలేకపోయిందని చెప్పొచ్చు. యూపీ, బెంగాల్, మహారాష్ట్రలో ముస్లిం ఓటర్లు ఎక్కువ ఉండగా.. అయా రాష్టాల్లో బీజేపీ అనుకున్న రేంజ్‌లో సీట్లు సాధించలేకపోయింది.

# భారీగా ఆశావహులు.. మంత్రివర్గంలో ఎవరెవరు ?



అమరావతి : రాష్ట్రంలో టిడిపి కూటమి అతికొద్ది రోజుల్లోనే కొత్త ప్రభుత్వం ఏర్పాటు చేయబోతున్న నేపథ్యంలో మంత్రివర్గంలో స్థానం కోసం ఎవరి ప్రయత్నాల్లో ఉన్నారు. టిడిపి, జనసేన, బిజెపి సభ్యులతో ఉమ్మడిగా క్యాబినెట్ ఏర్పాటవుతుందనే చర్చ జరుగుతోంది. మంత్రులకు 25 మందికి అవకాశం ఉంది. వీటిలో పార్టీల వారీగా ఎన్ని అనేది తేలాల్సి ఉంది. టిడిపి నుంచి మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్సీ యనమల రామకృష్ణుడు పేరు మాత్రం మొదటి వరుసలో ఉంది. ఆయనకు గతంలో లానే ఆర్థిక, న్యాయ శాఖలు అప్పగించే అవకాశం ఉంది. 2019 నుండి 2024 వరకు అసెంబ్లీలో ప్రతిపక్ష సభ్యులుగా కీలకపాత్ర పోషించిన వారికి తొలి ప్రాధాన్యత ఇచ్చే అవకాశం ఉందని తెలిసింది. ఉమ్మడి జిల్లా నుంచి శ్రీకాకుళం జిల్లా నుంచి ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు, ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్ ఇద్దరిలో ఒకరికి ఇచ్చే అవకాశం ఉంది. విజయనగరం నుంచి మాజీ మంత్రులు కిమిడి కళా వెంకట్రావు, కె మురళీమోహన్, ఆర్‌విఎస్‌కె రంగారావు, అదితి గజపతిరాజు ఆశిస్తున్నట్లు తెలిసింది. విశాఖపట్నం నుంచి వంగలపూడి అనిత, చింతకాయల అయ్యన్నపాత్రుడు, గంటా శ్రీనివాసరావుకు అవకాశం ఉందని చెబుతున్నారు. తూర్పు గోదావరి జిల్లా నుంచి మాజీమంత్రి నిమ్మకాయల చినరాజప్ప, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, జ్యోతుల నెహ్రూ, వేగుళ్ల జోగేశ్వరరావు రేసులో ఉన్నారు. పశ్చిమ గోదావరి నుంచి పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు, ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణంరాజు, పితాని సత్యనారాయణ, ఉమ్మడి కృష్ణా నుంచి కొల్లు రవీంద్ర, కొలుసు పార్థసారథిలో ఇద్దరిలో ఒకరికి, గద్దె రామ్మోహన్‌రావు, బొండా ఉమామహేశ్వరరావు, మైలవరం ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పోటీపడుతున్నారు. గుంటూరు నుంచి రేపల్లె ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్, పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర, సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ, మహిళా కోటాలో గుంటూరు పశ్చిమ నుంచి భారీ మెజార్టీతో గెలిచిన గళ్ల మాధవి రేసులో ఉన్నారు. ప్రకాశం నుంచి అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవి, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, కొండెపి ఎమ్మెల్యే డోలా బాల వీరాంజనేయస్వామి పేర్లు వినిపిస్తున్నాయి. వీరిలో బాల వీరాంజనేయస్వామి గత అసెంబ్లీలో తన వాణిని వినిపించారు. నెల్లూరు జిల్లా నుంచి మాజీ మంత్రులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ఆనం రామనారాయణరెడ్డి, పి నారాయణ, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిల పేర్లు రేసులో ఉన్నాయి. ఈ జిల్లాకు రెండు మంత్రి పదవులు ఖాయంగా దక్కుతున్నాయి. కడప జిల్లా నుంచి కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి, పుట్టా సుధాకర్ యాదవ్, కర్నూలు జిల్లా నుంచి టిజి భరత్, మైనార్టీ కోటాలో ఎన్‌ఎండి ఫరూక్, కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత పేర్లు వినిపిస్తున్నాయి. అనంతపురం జిల్లా నుంచి ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత రేసులో ఉన్నారు. చిత్తూరు నుంచి పలమనేరు ఎమ్మెల్యే ఎన్ అమర్‌నాథ్ రెడ్డి, పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పేర్లు వినిపిస్తున్నాయి. పిఠాపురం సీటు జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కు త్యాగం చేసిన వర్మకు ఎమ్మెల్సీ ఇచ్చే అవకాశం ఉంది.

### జనసేన, బిజెపిలోనూ ఎక్కువే

కూటమిలో మిత్రపక్షాలైన జనసేన, బిజెపి పార్టీల నుంచి కూడా మంత్రి పదవులు కోరుతున్న ఆశావహులు ఎక్కువగానే ఉన్నారు. జనసేన నుంచి తెనాలి నుంచి గెలిచిన ఆ పార్టీ పిఎసి చైర్మన్ నాదెండ్ల మనోహర్, అనకాపల్లి నుంచి గెలిచిన మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ, నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం మాధవి, విశాఖ దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ యాదవ్, నిడదవోలు ఎమ్మెల్యే కందుల దుర్గేష్, రాజోలు ఎమ్మెల్యే దేవవరప్రసాద్ పేర్లు వినిపిస్తున్నాయి. బిజెపి నుంచి విజయవాడ పశ్చిమ నుంచి గెలిచిన సుజనా చౌదరి, అనంతపురం జిల్లా ధర్మవరం నుంచి గెలిచిన సత్యకుమార్, జమ్మలమడుగు నుంచి గెలిచిన ఆదినారాయణ రెడ్డి, ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్. ఈశ్వరరావు, విశాఖ ఉత్తరం ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు పేర్లు వినిపిస్తున్నాయి.

# రాయ్‌బరేలీ! వాయనాడ్! రాహుల్ దేన్ని వదులుకుంటారు?



న్యూఢిల్లీ: కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తన సిటింగ్ స్థానం కేరళలోని వాయనాడ్‌తోపాటు.. తన తల్లి ప్రాతినిధ్యం వహించిన ఉత్తరప్రదేశ్‌లోని రాయ్‌బరేలీ నుంచి పోటీ చేసి.. రెండింటిలోనూ ఘన విజయం సాధించారు. అయితే.. అనివార్యంగా ఆయన ఈ రెండింటిలో ఏదో ఒకటి వదులుకోవాల్సిందే. తనను ఎంపీగా గెలిపించిన రెండు నియోజకవర్గాల్లో ఒక నియోజకవర్గం ప్రజలను నిరుత్సాహపర్చాల్సిందే. వాయనాడ్‌లో సీపీఐ అభ్యర్థి అన్నే రాజాపై 3.64వేలకుపైగా భారీ ఓట్ల మెజార్టీతో రాహుల్ విజయం సాధించారు. రాయ్‌బరేలీలో కూడా బీజేపీ అభ్యర్థి దినేశ్ ప్రతాప్‌సింగ్‌పై 3.90 లక్షల ఓట్ల తేడాతో గెలిచారు. 2019లో వాయనాడ్‌లో 4.31 లక్షల భారీ మెజార్టీ సాధించారు. ఆ సమయంలో అమేథీ నుంచి కూడా పోటీ చేసినా.. అక్కడ ఓటమి నేపథ్యంలో సమస్య రాలేదు. అయితే.. ఇప్పుడు ఈ రెండింటిలో ఏదో ఒక దానికి ఆయన రాజీనామా చేయక తప్పదు. పార్లమెంటులో ప్రాతినిధ్యం వహించేందుకు ఏ సీటును ఎంచుకుంటారన్న ప్రశ్నకు రాహుల్ సమాధానం చెప్పలేదు. 'నేను రెండు సీట్ల నుంచి గెలిచాను. రాయ్‌బరేలీ, వాయనాడ్ ఓటర్లకు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. ఇప్పుడు ఈ రెండింటిలో ఏదో ఒకటి మాత్రమే ఎంచుకోవాలి. దానిపై చర్చించి, నిర్ణయం తీసుకుంటాను. రెండింటిలో కొనసాగలేను కదా.. కాబట్టి.. ఇంకా నేనేమీ నిర్ణయించుకోలేదు' అని ఆయన బదులిచ్చారు. 'వాయనాడ్ ఎంపీగా ఉంటారా? రాయ్‌బరేలీ ఎంపీగా ఉంటారా? అని నన్ను అడుగుతున్నారు. ఆ రెండింటికీ ఎంపీగా ఉండాలని ఉన్నది' అని ఆయన సరదాగా వ్యాఖ్యానించారు. దాదాపు 30 ఏళ్లుగా రాయ్‌బరేలీ ఎంపీగా ఉండి.. రాజ్యసభకు వెళ్లిన సోనియా గాంధీ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు ఆసక్తి రేపుతున్నాయి. మే 17న రాయ్‌బరేలీలో నిర్వహించిన ఎన్నికల ప్రచారసభలో భావోద్వేగంతో మాట్లాడిన సోనియాగాంధీ.. తన కుమారుడిని నియోజకవర్గ ఓటర్లు అప్పగిస్తున్నానని, ఆయన మిమ్మల్ని నిరుత్సాహపర్చబోడని అన్నారు. దీన్ని గమనిస్తే.. రాహుల్ రాయ్‌బరేలీ నియోజకవర్గాన్నే ఎంచుకుని, వాయనాడ్‌కు రాజీనామా చేస్తారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

### ప్రియాంక పోటీ చేస్తారా?

రెండింటిలో ఒక దానికి రాహుల్ రాజీనామా చేస్తే ఉప ఎన్నిక అనివార్యమవుతుంది. ఆ సమయంలో రాయ్‌బరేలీ నుంచి ప్రియాంక గాంధీ పోటీ చేసే అవకాశాలను కొట్టిపారేయలేమని రాజకీయ పరిశీలకులు అంటున్నా రు. తన తల్లి, సోదరుడు ప్రాతినిధ్యం వహించిన రాయ్‌బరేలీ, అమేథీ నియోజకవ ర్గాలను ప్రియాంక గాంధీయే పర్యవేక్షిస్తూ వచ్చారు. ఈ నేపథ్యంలో రాహుల్ స్థానంలో ప్రియాంకను రాయ్‌బరేలీ ప్రజలు అంగీకరిస్తారనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. అదే సమయంలో రాజకీయంగా కీలకమైన ఉత్తరప్రదేశ్‌లోని నియోజకవర్గం కనుక రాయ్‌బరేలీని ఉంచుకుని, వాయనాడ్‌కు రాజీనామా చేస్తారనే వాదనలూ ఉన్నాయి. రాయ్‌బరేలీలో గెలిస్తే వాయనాడ్‌ను రాహుల్ వదిలేస్తారని బీజేపీ, వామపక్షాలు ఎన్నికల ప్రచారం సందర్భంగా విమర్శించిన విషయం తెలిసిందే.

# బిజెపిని దెబ్బకొట్టిన యూపి



లక్నో, బీజేపీ ఎన్నో ఆశలు పెట్టుకున్న ఉత్తరప్రదేశ్ ప్రజలు ఈసారి ఆ పార్టీకి చేదు ఫలితాలను మిగిల్చారు. రామాలయ నిర్మాణం కూడా రక్షించలేక పోయింది. యూపిలో ముస్లింలు, యాదవులు, ఎస్సీలు, ఎస్టీలు రిజర్వేషన్ల భయంతో వ్యతిరేకంగా ఓటేశారని అంచనా వేస్తున్నారు. యోగి పాలన భేషుగ్గా ఉన్నా ప్రజలకు కొత్త భయాలు వెన్నాడాయని అంటున్నారు. దేశంలోనే అత్యధిక లోక్‌సభ స్థానాలు కలిగిన రాష్ట్రంలో బీజేపీ భారీగా సీట్లు కోల్పోయింది. యూపీలోని మొత్తం 80 నియోజకవర్గాలకు గానూ బీజేపీ 2014లో 71 స్థానాలను, 2019లో 62 స్థానాలను గెలుచుకున్నది. ఈ ఎన్నికల్లో మాత్రం బీజేపీ 74 స్థానాల్లో పోటీ చేసి 33 స్థానాలను మాత్రమే గెలుచుకోగలిగింది. సమాజ్‌వాదీ, కాంగ్రెస్ పార్టీ పొత్తు ఇక్కడ బీజేపీ సీట్లకు భారీగా గండి కొట్టింది. అఖిలేశ్ యాదవ్ నేతృత్వంలోని సమాజ్‌వాదీ పార్టీ అనూహ్యంగా పుంజుకున్నది. అయోధ్య రామమందిర నిర్మాణం బీజేపీకి రాజకీయంగా లాభం చేకూర్చలేదు. ఆ పార్టీ గొప్పగా చెప్పుకున్న యోగి ఆదిత్యనాథ్ బుల్డోజర్ పాలసీ బెడిసికొట్టింది. రాష్ట్రం నుంచే పోటీ చేసినప్పటికీ మోదీ మ్యాజిక్ ఈసారి పని చేయలేదు. అప్నాదల్(సోనేవాల్), ఆర్‌ఎల్‌డీ, సుహల్‌దేవ్ భారతీయ సమాజ్ పార్టీ, నిషాద్ పార్టీలతో పొత్తు కుదుర్చుకొని, సామాజిక సమీకరణాలను అనుకూలంగా మార్చుకునేందుకు కమలం పార్టీ చేసిన ప్రయత్నాలు కూడా అంతగా ఫలించలేదు. ఉత్తరప్రదేశ్‌లో పదేండ్ల తర్వాత మొదటిసారి బీజేపీ దూకుడుకు బ్రేకులు పడ్డాయి. సమాజ్‌వాదీ, కాంగ్రెస్ పార్టీల పొత్తు ఇండియా కూటమికి సత్ఫలితాలను ఇచ్చింది. 2014లో కేవలం 5 స్థానాలు, 2019లో 5 స్థానాలకే పరిమితమైన సమాజ్‌వాదీ పార్టీ ఈసారి 62 స్థానాల్లో పోటీ చేసి ఏకంగా 37 స్థానాలను కైవసం చేసుకుంది. 2019లో ఒకే ఒక్క స్థానానికి పరిమితమై ఉనికి కోల్పోయే స్థితిలో ఉన్న కాంగ్రెస్ ఈసారి ఆరు స్థానాలను గెలుచుకుంది. గత ఎన్నికల్లో రాహుల్ గాంధీ ఓడిపోయిన అమేథీలో ఈసారి కాంగ్రెస్ అభ్యర్థి కిశోరీలాల్.. స్మృతి ఇరానీని ఓడించారు. ఇకపోతే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేంతగా బలం ఇండియా కూటమికి లేదు. అయినా రాయి వేదద్దామన్న ఆలోచనతో పావులు కదుపుతోంది. ఈ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైనన్నీ సీట్లు సాధించినా.. ఏ పార్టీకి సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేంత మెజారిటీ మాత్రం దక్కలేదు. ఈ నేపథ్యంలో సంకీర్ణ సర్కారు ఏర్పాటుకు ఎన్డీఏ సిద్ధమవుతుంటే, ఎన్డీఏలోని కీలక భాగస్వామ్య పక్షాలైన జేడీయూ, టీడీపీని తమవైపు తిప్పుకుని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అవకాశాలపై ఇండియా కూటమి పావులు కదుపుతోంది.

# నితీశ్ ఒకవేళ కింగ్ మేకర్ అయితే.. బీహార్‌కు ప్రత్యేక హోదా



పాట్నా: ప్రధాని మోదీ తొలిసారిగా ఇతర పార్టీలపై ఆధారపడాల్సి వచ్చింది. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ మ్యాజిక్ ఫిగర్‌ను దాటలేకపోయింది. ఎన్డీయేలోని సహకారం తీసుకుంటే తప్ప ఆ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేదు. దీంతో ఆలో బీజేపీ తర్వాత అత్యధిక సీట్లు సాధించిన టీడీపీ, బీహార్ సీఎం నితీశ్ కుమార్ సారధ్యంలో జేడీయూ మద్దతు తప్పనిసరి. దీనితో వారిద్దరినీ కింగ్‌మేకర్‌లుగా అంతా అభివర్ణిస్తున్నారు. ఈ నేపథ్యంలో బీహార్ మాజీ ఉపముఖ్యమంత్రి, ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ (తేజశ్వి యాదవ్) స్పందించారు. నితీశ్ నిజంగానే కింగ్ మేకర్ అయితే బీహార్‌కు ప్రత్యేక రాష్ట్ర హోదా తీసుకురావాలన్నారు. అదేవిధంగా దేశవ్యాప్తంగా కులగణన చేయించాలని. ఇదే ఆయనకు మంచి అవకాశం అని చెప్పారు. ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన సీట్లు ఉన్నాయి. కొత్తగా ఏర్పడే ప్రభుత్వం బీహార్‌కు మద్దతుగా ఉండాలంటే, రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇచ్చేలా చూడాలన్నారు. ప్రధాని మోదీ మాయాజాలం ఇక ముగిసింది. ఆయన ఇప్పుడు ఎన్డీయే మిత్రపక్షాలపై ఆధారపడాల్సి ఉందని చెప్పారు. బీహార్‌లో రాజకీయ ప్రత్యర్థులైన నితీశ్‌కుమార్, ఆర్జేడీ అగ్రనేత తేజస్వీయాదవ్ ఇద్దరూ ఒకే విమానంలో ఢిల్లీకి వెళ్లడం దేశ రాజకీయాల దృష్టిని ఆకర్షించిన విషయం. ఎన్డీయే, ఇండియా కూటములు రెండు బుధవారం దేశ రాజధానిలో మిత్ర పక్షాలతో సమావేశం నిర్వహించారు. ఎన్డీయే భేటీకి హాజరుయ్యేందుకు నితీశ్, ఇండియా భేటీకి వెళ్లేందుకు తేజస్వీ పాట్నా విమానాశ్రయం నుంచి ఒకే విమానంలో బయలుదేరారు. అంతేకాదు, ముందుసీట్లో నితీశ్, ఆయన వెనక సీట్‌లోనే తేజస్వీ కూర్చోవడం విశేషం. బీహార్‌లోని 40 లోక్‌సభ స్థానాలకు ఎన్డీయే కూటమి 12 గెలుచుకుంది. సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేకపోయిన బీజేపీకి ఇప్పుడు నితీశ్ కీలక వ్యక్తిగా మారారు. ఇక, ఇండియా కూటమిలో ఆర్జేడీ నాలుగు స్థానాలు గెలుచుకుంది. ఢిల్లీ వెళ్లేముందు తేజస్వీ మాట్లాడుతూ లోక్‌సభ ఎన్నికల్లో తమకు స్థానాలు పెరిగాయని, కోటికిపైగా ఓట్లు సొంతం చేసుకున్నట్టు చెప్పారు.

# ఎరువులు, విత్తనాల దుకాణాల్లో తనిఖీలు

కామారెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారిణి భాగ్యలక్ష్మి కామారెడ్డి జిల్లా పెద్దకొడప్గల్ మండల కేంద్రంలోని ఎరువులు, విత్తనాల దుకాణాల్లో బుధవారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. మండల కేంద్రంలోని అన్ని దుకాణాల్లో రికార్డులు పరిశీలించగా సక్రమంగా నమోదు చేస్తున్నట్లు గుర్తించారు. స్థానికంగా విధులు నిర్వహిస్తున్న వ్యవసాయ అధికారీ, ఏఏవోలు ఎరువుల, విత్తనాల దుకాణాలను పరిశీలిస్తూ ఉండాలని సూచించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. రైతులు విత్తనాలను కొనుగోలు చేసే సమయంలో ధరలను, కాలపరిమితి, చూసుకొని రశీదులను భద్రంగా దాచుకోవలని తెలియజేశారు. ఆమె వెంట ఏవో నదీమ్, తదితరులు ఉన్నారు.

# 3,195 మంది స్వతంత్ర అభ్యర్థుల్లో.. గెలిచింది ఏడుగురే..!

హైదరాబాద్ : 2024 సార్వత్రిక ఎన్నికల్లో 3,195 మంది ఇండిపెండెంట్లు పోటీ చేస్తే గెలిచింది మాత్రం ఏడుగురే. ఈ ఏడుగురిలో పంజాబ్ నుంచి ఇద్దరు, బీహార్, మహారాష్ట్ర, జమ్మూకశ్మీర్, లడఖ్, డామన్ డయ్యూ నుంచి ఒక్కొక్కరు గెలిచారు. స్వతంత్ర అభ్యర్థుల్లో బారాముల్లా నుంచి గెలుపొందిన అబ్దుల్ రషీద్ షేక్ అలియాస్ ఇంజినీర్ రషీద్ అత్యధికంగా 2 లక్షల ఓట్ల పైచిలుకు మెజార్టీతో గెలుపొందారు. ఇంజినీర్ రషీద్ చేతిలో మాజీ సీఎం ఒమర్ అబ్దుల్లా ఓటమి చవిచూశారు. ఇక డమన్ డయ్యూ నుంచి గెలుపొందిన పటేల్ ఉమేశ్ బాయ్ అత్యల్పంగా 6,225 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.

### ఆ ఏడుగురు ఇండిపెండెంట్లు వీరే..

పూర్ణియా(బీహార్)– రాజేశ్ రాజన్ అలియాస్ పప్పు యాదవ్(23,847 ఓట్ల మెజార్టీ)

సంగ్లీ(మహారాష్ట్ర)– విశాల్ ప్రకాశ్ బాపు పాటిల్(1,00,053 ఓట్ల మెజార్టీ)

ఖదూర్ సాహిబ్(పంజాబ్) – అమృత్ పాల్ సింగ్(1,97,120 ఓట్ల మెజార్టీ)

ఫరీద్ కోట్(పంజాబ్) – సరబ్‌జిత్ సింగ్ ఖల్సా(70,053 ఓట్ల మెజార్టీ)

డామన్ డయ్యూ – పటేల్ ఉమేశ్ భాయ్ ( 6,225 ఓట్ల మెజార్టీ)

బారాముల్లా(జమ్మూకశ్మీర్) – అబ్దుల్ రషీద్ షేక్(2,04,142 ఓట్ల మెజార్టీ)

లడఖ్ – మహ్మద్ హనీఫా(27,862 ఓట్ల మెజార్టీ)

### 2019 ఎన్నికల్లో నలుగురే విజయం

2014లో కేవలం ముగ్గురు ఇండిపెండెంట్లు మాత్రమే గెలిచారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో 3,443 మంది స్వతంత్రులు పోటీ చేశారు. కానీ గెలిచింది మాత్రం నలుగురే. 2019లో మహారాష్ట్రలోని అమరావతి నుంచి స్వతంత్ర అభ్యర్థిగా గెలుపొందిన నవనీత్ రాణా ఈసారి బీజేపీ టికెట్‌పై పోటీ చేశారు. డామన్ డయ్యూ నుండి స్వతంత్ర ఎంపీగా గెలిచిన మోహన్ డెల్కర్ కన్నుమూశారు. అస్సాంలోని కోక్రాజార్ నుంచి నబ హీరా కుమార్ సర్నియా, కర్ణాటకలోని మాండ్య లోక్‌సభ స్థానం నుంచి సుమన్ లతా అంబరీష్ స్వతంత్ర ఎంపీలుగా ఎన్నికయ్యారు.



### 1957లో అత్యధికంగా 42 మంది ఇండిపెండెంట్లు గెలుపు

1952లో జరిగిన తొలి లోక్‌సభ ఎన్నికల్లో 37 మంది స్వతంత్ర అభ్యర్థులు విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో మొత్తం 1874 మంది పోటీ చేయగా, అందులో 533 మంది ఇండిపెండెంట్లు ఉన్నారు. 360 మంది డిపాజిట్లు గల్లంతయ్యాయి. 1957 లోక్‌సభ ఎన్నికల్లో అత్యధికంగా 42 మంది స్వతంత్ర ఎంపీలు గెలుపొందారు. ఈ ఎన్నికల్లో 1519 మంది అభ్యర్థుల్లో 481 మంది స్వతంత్రులు పోటీలో ఉన్నారు. 1962లో 20 మంది గెలిచారు. 1967 ఎన్నికల్లో 35 మంది విజయం సాధించి పార్లమెంట్‌లో అడుగు పెట్టారు.

## ఇక్కడ ఇకలెక్టర్లు..అక్కడ ఎమ్మెల్యేలు

నిజామాబాద్,ఉమ్మడి నిజామాబాద్ జిల్లా పాలనాధికారులుగా ఇది వరకు పని చేసిన బి.రామాంజనేయులు, డి.వరప్రసాద్ ఆంధ్రప్రదేశ్‌లో ఎమ్మెల్యేలుగా గెలుపొందారు. రామాంజనేయులు 2007 జూన్ 7 నుంచి 2009 జూన్ 17 వరకు ఇందూరు కలెక్టర్‌గా పని చేశారు. ఆయన గుంటూరు జిల్లా ప్రత్తిపాడు(ఎస్సీ) నియోజకవర్గం నుంచి తెలుగుదేశం అభ్యర్థిగా 42,015 ఓట్ల భారీ మెజారిటీతో గెలుపొందారు. డి.వరప్రసాద్ 2010 ఫిబ్రవరి 17 నుంచి 2012 జులై 30 వరకు ఇక్కడ పనిచేశారు.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com